


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

మంగళవారం | 19 ఆగస్టు 2025 | పేజీలు 8


# 'అవగాహన లేకుండా ఎలా వస్తారు'

## సమగ్ర సమాచారం లేకుండా సమావేశాలకు సరికాదు

## విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆగ్రహం


ఒంగోలు, మేజర్‌న్యూస్ : 'మీ మండల, మున్సిపాలిటీల పరిధిలో ఏం జరుగుతోందో, అభివృద్ధి పనుల పురోగతి ఏ స్థాయిలో ఉందో కూడా మీకు అవగాహన లేదా.. మీటింగ్‌కు పిలుస్తున్నప్పుడు కనీసం వాటికి సంబంధించిన సమాచారం కూడా లేకుండా ఎలా వస్తారు.. ఈ నిర్లక్ష్యం సరికాదని, ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్, మెడికల్, పంచాయతీ, డ్వామా శాఖల ద్వారా చేపడుతున్న పనులు, సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలపై సోమవారం తన క్యాంపు కార్యాలయం నుంచి మున్సిపల్ కమిషనర్లు, మండలస్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పలు అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తుండగా స్పష్టమైన సమాధానాలు చెప్పకుండా కొందరు మున్సిపల్ కమిషనర్లు,



ఎంపీడీవోలు తెల్లముఖం పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం తగిన సమాచారంతో కూడా ఎందుకు రాలేదని కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. 'బాధ్యతాయుతమైన స్థాయిలో ఉన్న మీరే ఇలా ఉంటే మీ కింది స్థాయిలో పనిచేసే సచివాలయ సిబ్బందిని ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారో దీనిని బట్టే తెలుస్తోందని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి, ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని తీవ్రంగా హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంలో ఇప్పటికీ 286 ఈకే.వై.సీ పెండింగ్ ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనితోపాటు హౌస్ హోల్డ్ ఈకేవైసీ సర్వేను కూడా ప్రత్యేక డ్రైవ్ మోడులో చేపట్టాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది అందరూ కచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ఈ విషయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించాలని నిర్దేశించారు. పెండింగులో ఉన్న ఇంకుడు గుంతల పనులను 15 రోజుల్లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, డ్వామా పి.డి జోసఫ్‌కుమార్ పాల్గొన్నారు.



## రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టులకు సహకారం అందించాలి




### కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్‌ను కలిసిన మంత్రి లోకేష్, ఎంపిలు మాగుంట, తెన్నేటి

ఒంగోలు, మేజర్‌న్యూస్: శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన మారిటైమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పోర్టుల ఆధారిత అభివృద్ధి, జలరవాణా ప్రాజెక్టులకు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం కేంద్ర షిప్పింగ్, ఓడరేవులు, జలరవాణా శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్‌ని న్యూఢిల్లీలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహచర ఎంపీలతో పాటు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, సహచర ఎంపిలు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి సీఎం సహాయనిధి

## రూ.50 లక్షల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్ అనారోగ్యాల బారినపడిన పేదలకు సీఎం సహాయ నిధితో కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు ఎంతగానో దోహదప డుతుందని దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి నియోజకవర్గంలోని 85 మంది పేద, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు 50,42,669 రూపా యల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను దర్శిలోని ఆమె నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పార్టీలు కతీతంగా అర్హత ఆధారంగా సీఎం సహాయనిధి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అనారోగ్య బాధితుడికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు గొట్టిపాటి లక్ష్మీ తెలియచేశారు. అనంతరం చెక్కుల అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి, దొనకొండ, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వరరెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, నియోజకవర్గం టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.





## మోపాడు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: మోపాడు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి, ఆయకట్టు రైతులకు నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధికారులు ఆదేశించారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో సోమవారం ఇరిగేషన్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం మొదలైన దృష్ట్యా రైతులకు సాగు నీరు అందించడం అత్యవసరమని తెలిపారు. మోపాడు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులలో భాగంగా జైకా సహకారంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఇంకా పూర్తి కాలేదు. ఇవి ఆలస్యం కావడం వలన ఆయకట్టు రైతులు ఇబ్బందులు ఎదుర్కోకూడదని స్పష్టం చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. రైతుల జీవనోపాధి వ్యవసాయం మీద ఆధారపడి ఉంటుందని గుర్తు చేస్తూ, వారిని ఆదుకునే విధంగా ఆయకట్టు రైతులకు ఈ వర్షాకాలంలో పంటలకు సరిపడా నీరు అందేలా తప్పక చర్యలు తీసుకోవాలి అని ఆయన స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ శాఖ డిఈ విజయ భాస్కర్‌రెడ్డి, ఏఈలు సిహెచ్ ప్రసాద్, వినయ్‌కుమార్, రామకృష్ణ, మోపాడు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ సి.కొండయ్య, వైస్ చైర్మన్ ఎం.నరసింహారావు, కాంట్రాక్టర్ ఎమ్.వెంకట నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## విద్యుత్తు ప్రమాదాల నుంచి సురక్షితంగా ఉండాలి: విద్యుత్తు ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు

ఒంగోలు, మేజర్‌న్యూస్: వర్షాలు పడుతున్న క్రమంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా విద్యుత్ శాఖ సూచించిన పలు సూచనలు, జాగ్రత్తలను తప్పక పాటించాలని కోరారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ 1912 లేదా ఎల్.ఎం.సి 9440817491 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు.

**పాటించాల్సిన జాగ్రత్తలివే**

వర్షపు వేళ విద్యుత్ స్తంభాలు,

మిగతా 6లో

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**

రైతులకు ఎరువుల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో అన్ని మండల తహసిల్దార్లు, ఎంఏఓలు,ఏడిఏ లతో, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో యూరియా సమస్యలపై ఆయన రైతులను ఆరా తీశారు. ఒక ఎకరానికి డిఏపి, యూరియా ఎంత మోతాదులో అవసరమవుతుందో తగు వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. షాపులలో డిఏపి, యూరియా తగినంత అందుబాటులో లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డిఏపి, యూరియా సరఫరా పై




ఆయన మార్క్ఫెడ్ అధికారులను, వ్యవసాయ అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో డీఏపీ, యూరియా తగినంత అందుబాటులో ఉందని, డిఏపి,యూరియా కొరత ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో రైతులు ముందుగానే అధిక మొత్తంలో వాటిని కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నారని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డిఏపి, యూరియా నిల్వలపై ఆయన అధికారులను ఆరా తీశారు. జిల్లాలో డిఏపి, యూరియా తగినంత అందుబాటులో ఉందని, ఎవరు ఆదుర్తపడాల్సిన పనిలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏ షాపు వారైనా ఎరువులను అధిక ధరలతో అమ్మిన వారిపై ఫిర్యాదు చేయాలని ఆయన రైతులకు తెలిపారు. ఇన్చార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్యాంసన్, డిఎం మార్క్ఫెడ్ కరుణశ్రీ,, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, డిప్యూటీ కలెక్టర్ లవన్న, రైతు సంఘ సభ్యులు, నీటి సంఘ సభ్యులు, పిఏసిఎస్ లు,వీక్షణ సమావేశం ద్వారా చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, మండల తహసిల్దార్లు, ఎం ఏ ఓ లు, ఏ డి ఏ లు పాల్గొన్నారు.



## స్వతంత్ర సేనాని నేతాజీ

బాపట్ల టౌన్, మేజర్న్యూస్: 1943లోనే సింగపూర్ లో స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ధీశాలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 81 వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.సి. సాయిబాబు మాట్లాడుతూ 1943లోనే సింగపూర్ లో స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ధీశాలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని తెలియజేశారు. వెలుగు ఏ పి ఎం దగ్గుబాటి సురేష్, న్యాయవాది టీ.భాస్కర రావు, నాయకులు తోట కృష్ణ, గోపి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మకర్తల మండలి చైర్మన్గా ఆచార్యులు

నిజాంపట్నం, మేజర్న్యూస్: నిజాంపట్నం మండలం ముత్తు పల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామ స్వామి దేవస్థానం అనువంశిక ధర్మకర్త అయిన శ్రీ జి.వి.ఆర్.కె.ఎస్ ఆచార్యులు సోమవారం ధర్మకర్తల మండలి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ధర్మకర్తల మండలి చైర్మన్ ఆచార్యులు మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతను స్వామి సేవకు అంకితం చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ధర్మకర్తలు అభినందనలు తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చినుకు పడితే చిత్తడే: మస్తాన్బేగ్

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: నీలి బంగారయ్య ఉన్నత పాఠశాలలో చినుకు పడితే చిత్తడే అంటూ గ్రామ అభ్యుదయ కమిటీ సభ్యుడు మస్తాన్ బెగ్ ఆగ్రహించారు. మండల పరిధిలోని చందోలు గ్రామంలో నీలి బంగారయ్య ఉన్నత పాఠశాలలో వర్షం పడితే విద్యార్థులకు పాఠశాల లోపలికి వెళ్లాలి అంటే కాలు తడవనిది వెళ్లే పరిస్థితి లేదు స్థానిక పంచాయతీ వారు కానీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కానీ ఎవరు ఆ నీరును బయటికి పోయే విధంగా చేయకపోవడంతో లోపల దోమలతో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు.



ఇప్పటికైనా స్పందించి అధికారులు నీరును బయటకు వెళ్లే విధంగా చేసి బ్లీచింగ్, దోమల మందు వేసే విధంగా పనిచేయాలని గ్రామ ప్రజలు గ్రామ అభ్యుదయ కమిటీ సభ్యులు మస్తాన్ బేగ్ అధికారులను కోరుతున్నారు.



## నిజాంపట్నం హార్బర్లో మూడో నెంబర్ ప్రమాద సూచిక

నిజాంపట్నం, మేజర్ న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అది వాయుగుండంగా మారుతున్న తరుణంలో దాని ప్రభావం వలన ఆదివారం రాత్రి నుంచే మండలములో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నిజాంపట్నం హార్బర్ లో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక ఎగురవేసినట్లు అధికారులు తెలిపారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని వేటకు వెళ్లి ఉన్న బోట్లన్ని ఒడ్డుకుచేరాలని అధికారులు సమాచారం అందించినట్లు తెలిపారు. తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు, అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

## రైతులకు ఎరువులు అందించాలి: గోపాలం రాము



వేమూరు(భట్టిప్రోలు)మేజర్న్యూస్: ఖరీఫ్ సాగుకు సకాలంలో రైతులకు అందాల్సిన ఎరువులు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సాగు ప్రారంభించి 50 రోజులు అవుతున్న ఎరువులు కొరత మూలంగా రైతులు తమ పొలాల్లో ఎరువులు వేసుకోలేకపోతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షులు గోపాలం రాము తెలిపారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగు ప్రారంభించి 50 రోజులవుతున్న ఇప్పటివరకు రైతులు తమ పొలాల్లో ఎరువు వేసుకోలేకపోయారన్నారు. ప్రభుత్వం సొసైటీల ద్వారా ఎరువులు అందిస్తున్నప్పటికీ అరకొరగ అందుతున్నాయి తప్ప పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో లేవన్నారు. యూరియా లభ్యం కాక రైతులు అనేక ఇబ్బందులు పడు తున్నారన్నారు. సొసైటీల ద్వారా అందించే ఎరువులను టిడిపి నేతలు అవసరానికి మించి తెచ్చుకుని నిల్వ చేసుకుంటు న్నారని,సామాన్య రైతులకు యూరియా అందటం లేదన్నారు.అదికాక సహకార సం ఘాల వారు అధిక రేట్లకు సుదూర ప్రాంతాలకు యూరి యా తరలిస్తున్నారని ఆరోపిం చారు. సొసైటీ పరిధిలోని రైతులకు యూరియా అందక నేటి వరకు పంటలకు ఎరువులు వేసుకోలేకపోయమనే దయనీయ స్థితిలో రైతులు ఉన్నారన్నారు. ప్రైవేటు వ్యాపారులు ఎరువులను కొన్ని నిబంధనల కారణంగా తీసుకురావడం లేదని,ప్రైవేటు వ్యాపారులు కూడా ఎరువులు అందిస్తే రైతులకు కొంత ఇబ్బందులు తగ్గుతాయని రాము అన్నారు. తక్షణం అధికారులు స్పందించి ఎరువుల కొరత నివారించాలని లేనిపక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎరువులు కోసం ఆందోళనకు దిగాల్సి వస్తుందని రాము హెచ్చరించారు.

## విద్యాభివృద్ధికి చేయూత అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: పాఠశాల అభివృద్ధి విద్యాభివృద్ధికి విద్యార్థులకు చేయూత ఇవ్వడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి జె.ప్రసాదరావు అన్నారు. సోమవారం మండలంలోని ముండ్లపాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పియంసి



మాజీచైర్మన్ పులిరామచంద్రారెడ్డి టైలు, గుర్తింపుకార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ నైపుణ్యతను పెంచేవిధంగా కార్పొరేట్ తరహాలో విద్యార్థులకు సామగ్రి సమకూర్చి అందజేయడం అభినందనీయమని అదేవిధంగా పాఠశాల అభివృద్ధి విద్యార్థుల సంక్షేమానికి వసతుల కల్పనకు ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరు సహకరించాలని రాష్ట్రప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేకంగా అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రతివిద్యార్థి కష్టపడి చదివి ఉన్నతస్థాయిలో రాణించాలని టై, గుర్తింపు కార్డు ట్యాగులు అందజేసిన పులిబ్రదర్స్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ప్రసాదరావు, దాతలు పులి రామచంద్రారెడ్డి మాల్యాద్రి, ఉపాధ్యాయ సిబ్బంది కె.చెన్నయ్య, జి.రామకృష్ణ, యన్.గాంధీ, పియంసి చైర్మన్ లక్ష్మీనారాయణ, షేక్ గౌస్ బాషా, పులి వెంకట నారాయణ, శ్రీను, స్థానికులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఎరువులు: వ్యవసాయాధికారి రమేష్బాబు

నగరం, మేజర్ న్యూస్ : వ్యవసాయానికి అవసరమైన యూరియా ఎక్కడా కొరతలేదని, అవసరమైన మేరకు డిఏపీ ఎరువులు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి వి. రమేష్బాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆయా ఎరువుల దుకాణాలను ఎఓ రమేష్బాబు తన సిబ్బందితో తనిఖీ చేసి మాట్లాడుతూ వ్యాపారులు ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసికోవడమేగాక, షాపుల లైసెన్సులు రద్దుచేస్తామని హెచ్చరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకంలో పేరులేని రైతులు ఈ నెల 20వ తేదీలోపు రైతు సేవా కేంద్రంలో అర్జీ సమర్పించాలన్నారు. ప్రకృతిలో చోటుచేసి



కొన్న పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి సెలవులు రద్దు అయిన కారణంగా వారంతా రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం దుకాణాల్లోని ఎరువులు, స్టాక్ రిజిష్టరు, బిల్ బుక్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



## బదిలీ అయిన నాగరాజును సత్కరించిన బ్రాంచ్ సిబ్బంది

చుండూరు(భట్టిప్రోలు)మేజర్న్యూస్: చుండూరు మండలం చినపరిమి గ్రామంలోని ఆంధ్రా ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గా పని చేస్తున్న కటారి నాగరాజు గుంటూరు రీజినల్ ఆఫీస్ కు బదిలీ కావడంతో సోమవారం బ్యాంకు సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఏడాది పాటు బ్రాంచ్ మేనేజర్ గా పనిచేసి ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి మన్ననలు పొందిన నాగరాజు ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో బదిలీ పై అనకాపల్లి-కె డి.పేట నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చి నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేనేజర్ దోమ నాగరాజు,అసిస్టెంట్ మేనేజర్ జ్యోతిర్మయి, బ్యాంకు సిబ్బంది గాజుల హిమజ,మాచర్ల వీరేంద్ర,ఉన్నం సౌమ్య,గ్రామ పెద్దలు అవుతు వేంకటేశ్వరరెడ్డి,జంగా వెంకట రమణ రెడ్డి,ఆళ్ల వెంకట రెడ్డి,మల్లంపాటి భావన్నారాయణ రెడ్డి,సంగపు వేణు మాధవ్,అవుతు అమృత కుమారి తదితరులు పాల్గొన్నారు.



## బొడ్డువారిపాలెం పీఏసీఎస్ బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం

నగరం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మంత్రిపాలెం శివారు బొడ్డువారిపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన పాలక వర్గం బాధ్యతలు చేపట్టారు. సోమవారం సంఘ కార్యాలయం వద్ద నూతన అధ్యక్షులుగా దండమూడి నాగమల్లేశ్వరరావు, డైరెక్టర్లుగా నాగళ్ళ సాయిబాబు, షేక్ ఇస్సాక్వలిలు ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు అనగాని శివప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని పలువురు సత్కరించారు. కార్యక్రమంలో మంత్రిపాలెం సర్పంచ్ మల్లంపాటి ప్రమీల, జడ్పీటీసీ సభ్యులు మేకా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, దండమూడి ధరణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరగాలి: జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదులపై వెంటనే విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 64ఫిర్యాదులు అందాయి. జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు వారి ఫిర్యాదుల గురించి పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. ఫిర్యాదు దారులతో ఎస్పీ ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ,ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గప్రసాద్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్దన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు దూరం

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా సోమవారం 7వ వార్డులో అలీ మజీద్ ప్రాంతంలో చైర్మన్ పర్యటించి, ప్రజలనుండి నేరుగా సమస్యలను తెలుసుకొగా పారిశుద్ధ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నామని చైర్మన్ దృష్టికి తెచ్చారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు ధరి చేరవన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. ఈకార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 20 నుంచి 25 వరకు ఒంగోలులో నిర్వహించనున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం కనిగిరిలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక దర్శి చెంచయ్య భవనం నుంచి ప్రారంభించి, గార్లపేట రోడ్డు, ఎమ్మెస్సార్ రోడ్, వైయస్సార్ రోడ్డు మీదుగా కందుకూరు రోడ్డు మీదగా ప్రధాన రహదారులలో ఈ బైక్ ర్యాలీని నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ జిపి రామారావు మాట్లాడుతూ ఈ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు మొట్టమొదటిసారిగా ప్రకాశం జిల్లాలో ఒంగోలులో జరగనున్నందున ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గులాం హుసేన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐటియుసి నాయకులు ఖాసిం పీరా, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్ట సుబ్బారావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జంటలకు ఘనంగా వివాహం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సూర్యశ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షహనాజ్-సర్దార్ భాష ఆధ్వర్యంలో ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో సోమవారం మధుసూదన్‌రావు లక్ష్మీ దంపతులు, రాజశేఖర్ ప్రీతి దంపతులుకు ఘనంగా వివాహం జరిగింది. ఈ సందర్భంగా సూర్య శ్రీట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ, ట్రస్టు సెక్రెటరీ షేక్ సర్దార్ భాష, మానవతా సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని ఈ జంటలకు నిశ్చితార్థం తో పాటు మిగతా వారికి ఏ విధంగా వివాహం చేస్తారో వారి సాంప్రదా యం ప్రకారం వివాహం జరిపించారు. ఈ వివాహానికి వచ్చిన పెద్దలు బంధుమిత్రులు వధూవరులను ఆశీర్వదించారు. అందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండవ సుబ్బారావు కొల్లా మధు, కొమ్మి రమణయ్య, షేక్ మహబూబ్, మేడిశెట్టి సుబ్బా రావు, చిక్కాల కిరణ్‌కుమార్, జనసేవ శ్రీనివాసరావు, గొల్లపూడి రవి, వడ్డేంపూడి సుజాత, కోసూరి శ్రీదేవి, చిలుకూరి ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## 'జమాయత్ ఉలేమా ఈ హింద్' నూతన కార్యవర్గం ఎంపిక



వేటపాలెం,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం గ్రామంలో పెద్ద మసీదులో సోమవారం ఉదయం 11 గం.ల జామియత్ ఉలమా-ఎ-హింద్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఫ్తీ అబ్దుల్లా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జామియత్ ఉలమా-ఎ-హింద్ సహాయం కోసం ఏ మతానికి చెందిన వారైనా, ఏ కులానికి చెందిన వారైనా అర్థిస్తే, వారికి సహా యం అందజేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్య, ఉపాధి, సామాజిక సేవా రంగాల్లో సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. సోమవారం వేటపాలెం మండల స్థాయి నూతన జమాయాత్ ఉలేమా ఈ హింద్ ఎన్నికైన కార్యవర్గం సభ్యులు హాఫీజ్ షేక్ మొహమ్మద్ అనస్ సూఫీ, హాఫీజ్ ముస్తఫా వైస్ ప్రెసిడెంట్, షేక్ జిలాని, వైస్ ప్రెసిడెంట్ గాలి షరీఫ్, సెక్రెటరీ షేక్ అన్సర్, జాయింట్ సెక్రెటరీ షేక్ ఫక్రుద్దీన్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సుభాని ట్రెజరరీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## 30న విజయవాడలో 'స్ఫూర్తి' బహిరంగ సభకు తరలిరావాలి: శెగ్గెం శ్రీనివాసరావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 30వ తేదీన 'స్ఫూర్తి' పేరుతో విజయవాడలో తలపెట్టిన బహిరంగ సభకు తరలిరావాలని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సంచార జాతులతో ముఖాముఖి నిర్వహించే ఈ సభకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఒంగోలులోని పార్టీ జిల్లా కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారెడ్డి, ఓబిసి మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు తానికొండ సురేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని నమసింహం, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దండు శ్రీనివాస రావు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి ఆశారావు, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, జె. రమాదేవి, కే. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.






## బ్యాటరీ ఏజెన్సీ షాప్‌ను ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: బ్యాటరీ ఏజెన్సీ షాప్‌ను దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. నరసరావుపేట పట్టణంలో జి.కె.బ్యాటరీ ఏజెన్సీ షాప్‌ను తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, టిడిపి సీనియర్ నాయకులు కడియాల రమేష్ పాల్గొన్నారు. అనంతరం ఏజెన్సీ నిర్వాహకులు డాక్టర్ లక్ష్మి, సాగర్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొసైటీ డైరెక్టర్ బత్తిన ఓబయ్యకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు



పొదిలి, మేజర్‌న్యూస్: మాదాలవారిపాలెం సొసైటీ డైరెక్టర్ బత్తిన ఓబయ్యను సోమవారం టిడిపి శ్రేణులు మర్యాదపూర్వకంగా అనంతరం శాలువా కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బత్తిన ఓబయ్య ను సత్కరించిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోళ్ళ శీను కంబాలపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆవులూరి కోటప్ప నాయుడు, మండల టిడిపి యువ నాయకులు వీరిశెట్టి సురేష్, జనసేన యువ నాయకులు డి హనుమంతరావు, టిడిపి యువ నాయకులు పోలు దాసు బ్రహ్మయ్య, మాజీ వార్డు సభ్యులు వెలుగోలు వెంకటేశ్వర్లు, టిడిపి యువ నాయకులు బత్తిన వెంకటరావు తదితరులు ఉన్నారు.

## స్త్రీ శక్తి పథకాన్ని పర్యవేక్షించిన ఆర్టీసీ డిఎం



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం సోమవారం కందుకూరు, సిఎస్‌పురం రూట్ బస్సులు ఎక్కి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో సంభాషిస్తూ బస్సులో ప్రయాణం చేసే సమయంలో చిరునామా ఉన్న గుర్తింపు కార్డులు ఆధార్ కార్డు,రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన గుర్తింపు కార్డులను ప్రయాణికులు తమతో పాటు తెచ్చుకొని ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. రెండు రోజులపాటు ప్రయాణికులలో అవగాహన కలిగించుట కొరకు గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలని మర్యాదపూర్వకంగా చెబుతూ జిరాక్స్, డిజిటల్ రూపంలో ఉన్న గుర్తింపు కార్డులను అనుమతించాలని డ్రైవర్, కండక్టర్లకు సూచించారు. ఎటువంటి అలసత్వం లేకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు.

ONGOLE MUNICIPAL CORPORATION

E-Procurement Tender Notice No. - 657 to 730/2025-26, Dt. 18-08-2025

| | | 657 to 675 / 2025-26 | 676 to 730 / 2025-26 |
|---|---|---|---|
| 1. | Number of Works | 19 | 55 |
| 2. | Total value of works | Rs. 344.45 Lakhs | Rs. 535.53 Lakhs |
| 3. | Download Start Time | 19.08.2025 @ 4.00 PM | 21.08.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | 26.08.2025 @ 4.00 PM | 28.08.2025 @ 4.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph.: 98499 06599

Executive Engineer,
Ongole Municipal Corporation.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా చేయటమే కూటమి లక్ష్యం







భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిపరచి,తద్వారా రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూ 5 కోట్ల 31 లక్షల వ్యవసాయ రుణాలను శాసనసభ్యులు ఆనందబాబు,జిల్లా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్ పర్సన్ మక్కెన మల్లికార్జున రావు లు రైతులకు అందించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అధ్యక్షత వహించారు.ఎమ్మెల్యే ఆనందబాబు బాబు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు సకాలంలో అందించిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. అదేవిధంగా రైతులకు విత్తనాలు,ఎరువులు పురుగు మందులు సంఘంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆనందబాబు తెలిపారు.మరో ముఖ్య అతిథి జిల్లా బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సొసైటీలలో భట్టిప్రోలు సహకార సంఘం రైతులకు అందుబాటులో ఉండి రూ 120 కోట్ల మేర లావాదేవీలు జరిపి జిల్లాలో పేరుపొందినదన్నారు .ప్రస్తుతం 86 మంది రైతులకు రూ 5 కోట్ల 31 లక్షల విలువ గలిగిన సిసి,మరియు పంట రుణాలకు చెందిన చెక్కులను అందించడం జరిగిందన్నారు. గతంలో నిస్వార్ధపరుడు, నిష్కలంకుడు, అయిన మాజీ ఎమ్మెల్యే మమ్మనేని వెంకటసుబ్బయ్య జి డి సి సి బ్యాంక్ చైర్మన్ గా ఉన్న సమయంలో జిల్లాలో సంఘాలను అభివృద్ధి పథంలో నడిపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సభలో సహకార సంఘం చైర్పర్సన్ పరుచూరి రమేష్,వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి లు రైతుల నుద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వాకా ఆనంద శేషుబాబు, తహసిల్దారు ఎం శ్రీనివాసరావు,ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, జిల్లా బ్యాంక్ ఏజీఎం దొప్పలపూడి శ్రీనివాసరావు, బ్యాంకు మేనేజర్ సంపటి అరుణ,సంఘం సీఈవో వేములపల్లి శ్రీనివాస్,సంఘ డైరెక్టర్లు,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.సభలో సంఘంలో సభ్యుడైన బొజ్జ ఏసుబాబు అనే రైతు,ట్రాక్టర్ ప్రమాదంలో మరణించగా ఆయన కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద మంజూరైన రూ 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే మక్కెన మల్లిన మల్లికార్జునరావు లు మృతుని కుటుంబ సభ్యులకు అందించారు.

# పిల్లల స్క్రీనింగ్ టెస్ట్ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎన్


సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు హైస్కూల్లో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ ఏ.కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక అవసరాలు గల పిల్లల ఉచిత ఉపకరణాల సంతనూతలపాడు నియోజకవర్గస్థాయి నిర్ధారణ శిబిరమును సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ పి నాగేంద్ర నాయక్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు మాజీ సర్పంచ్ టిడిపి బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు అధ్యక్షత వహించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వపరంగా తప్పనిసరిగా పరికరాలను అందించాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఇందుకు తప్పక తాను కృషి చేస్తానన్నారు. గతంలో కూడా విభిన్న ప్రతిభావంతులకు తన వంతుగా సహకరించానని అన్నారు. నేడు కూడా సహకరించగలనని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఏఎల్ఎంఎం కో ప్రతినిధి



వైద్యులు జోగేంద్ర, జయరామ్‌లు శిబిరంలో సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 45 మంది పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా 40 మంది విద్యార్థులను అర్హులుగా గుర్తించారు. సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగు ఉప్పలపాడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఈ శిబిరములో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కెవి శ్రీలత సురేష్, పఠాన్ పర్వీన్, లు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవి లత, సంతనూతలపాడు టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్దన్, చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ దుంపా సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు, ఎం రామకృష్ణారెడ్డి, పి నారాయణస్వామి చౌదరి, ఎస్కే మక్బుల్ అట్లూరి అశోక్, కే ఆంజనేయులు, సమగ్ర శిక్ష నియోజవర్గ స్థాయి ఐ.ఇ.ఆర్.టిలు పి.వెంకటేశ్వర్లు, మాలిక్, అరుణ్ కుమారి, సుధాకర్ బాబు, మల్లేశ్వరి, పుష్పలత, నాగలక్ష్మి, సుజాత, మధుబాబు, సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వారి కుటుంబీకులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారామలక్ష్మణ ఆంజనేయ, ధ్వజస్థంభ ప్రతిష్ఠ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ ఏగువపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం విగ్రహప్రతిష్ఠ,ధ్వజస్థంభం ప్రతిష్ఠ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం కమిటీ నిర్వాహకులు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాలువాలతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సోమవారం ఉదయం యాగ శాల నందు వివిధ హోమాలు చేసి ప్రతిష్ఠ విగ్రహాలకు ధ్వజస్థంభంకు వేదపండితులు అర్చకులు ప్రత్యేక పూజలుచేసి నిర్ణీత శుభముహూర్త సమయంలో సీతారామచంద్ర సమేత లక్ష్మణస్వామి ఇతర దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠ చేసి అనంతరం





ధ్వజస్థంభం ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలుచేసి మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తజన సందడి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సిఎస్‌పురం సర్పంచ్ శ్రీరాంపద్మావతి, జె.లక్ష్మీదేవి, పునుగుపాటి రవికుమార్, పోకల మాల్యాద్రి, బొబ్బూరి రమేష్, బోయళ్ల నారాయణరెడ్డి, ఏ.రామ కృష్ణంరాజు, మన్నేపల్లి కార్తీక్,తోటచిన్నా, కె.వెంకట కొండయ్య, రేనాటివెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు, నాగరాజు, స్థానిక నాయకులు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 11 దేవాలయాలకు డిడిఎన్ఎస్ మంజూరు

మార్టూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలో 11 దేవాలయాలు ధూప దీప నైవేద్యం పథకం మంజూరు చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నియోజకవర్గంలో 11దేవాలయాలను ధూప దీప నైవేద్యం



పథకం కిందకి తీసుకొచ్చింది. ఆయా దేవాలయాలకు నెలకు రూ.10వేలు చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది. అర్చకుల వేతనం కింద రూ.7వేలు, ధూపదీప నైవేద్యానికి రూ.3వేలు వెచ్చించనున్నారు. దీంతో పలు దేవాలయాల్లో నూతన శోభ సంతరించుకొనుంది. అర్చకులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ వివరాలు ఇలా ఉన్నాయి. పర్చూరు మండలం తన్నీరు వారి పాలెం గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం, పోలేరమ్మ అమ్మవారి ఆలయం, నూతలపాడు శ్రీ పద్మాలంకమ్మ అమ్మవారి దేవస్థానం, ఎర్రం వారి పాలెం గ్రామంలోని విజయ గణపతి స్వామి దేవస్థానం, మార్టూరు మండలం బొల్లాపల్లి శ్రీ సీతారామ స్వామి దేవస్థానం, తాటివారి పాలెం గ్రామంలోని శ్రీ సీతా రామస్వామి దేవస్థానం, శ్రీ గోవింద మాంబ సమేత బ్రహ్మేంద్ర దేవస్థానం, ఇంకొల్లు మండలం వంకాయలపాడు శ్రీ పోలేరమ్మ దేవస్థానం, శ్రీ సిద్ధి వినాయక టెంపుల్, శ్రీ పుట్లల కామేశ్వరి అమ్మవారి దేవస్థానం, సుబ్బారెడ్డి పాలెం గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయం ఉన్నాయి.



## శుభకార్యంలో శిద్దా సుధీర్

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలో జరిగిన శుభ కార్యక్రమాలలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తనయుడు మాజీ టి.టి.డి బోర్డు సభ్యులు సుధీర్ కుమార్ పాల్గొన్నారు. మండలంలోని బొట్లపాలెంలో గర్నెపూడి ఇర్మియా కుమారుడు శ్రీమాన్, ప్రసన్న వివాహానికి హాజరై వధూవరులను ప్రముఖ పారిశ్రామిక వేత్త శిద్దా వెంకట సుధీర్ కుమార్ ఆశీర్వదించారు. పట్టణంలోని హ్యాపీ హోమ్స్‌లో రవీంద్ర నూతన గృహప్రవేశ కార్యక్రమంలో సుధీర్ కుమార్ పాల్గొన్నారు.




## విగ్రహప్రతిష్ఠ పూజలో కలెక్టర్ మురళి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ ఏగువపల్లె గ్రామంలో సోమవారం జరిగిన సీతారాముల విగ్రహప్రతిష్ఠ పూజల్లో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, కనిగిరి ఆర్డీఓ జి.కేశవర్ధనరెడ్డి, తహశీల్దార్ యస్.యం.హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిష్ఠ విగ్రహాలను దర్శించుకున్న కలెక్టర్ వెంకటమురళి ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం కమిటీ నిర్వాహకులు కలెక్టర్ వెంకటమురళి,ఆర్డీఓ కేశవర్ధనరెడ్డి,అధికారులను సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల జిల్లాకలెక్టర్ జె.వెంకటమురళి, కనిగిరి ఆర్డీఓ జి.కేశవర్ధనరెడ్డి, మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, అధికారులు, దేవస్థానం కమిటీ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లపాలెం గ్రామం ఎస్.సి కాలనీలో సోమవారం జరిగిన వివాహ కార్యక్రమానికి దర్శనీయస్పరక టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హాజరయ్యారు. టిడిపి నాయకులు గర్నెపూడి ఇర్మియా - ముత్యాలమ్మ కుమారుని వివాహ వేడుకలో డాక్టర్ లక్ష్మి పాల్గొని నూతన వధూవరులు సీయోను - ప్రసన్నలను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆశ్వీరాధించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, బొట్లపాలెం టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com


# క్రీడలతో శారీరక మానసిక ప్రశాంతత

**- ఆర్‌వివి ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవంలో ఎస్ఐ రజియా సుల్తానా -**



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్:మండలంలోని ఉప్పుగుండూరులో ఆర్‌వివి హైస్కూల్‌లో కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ గుమ్మడి నరేష్ ,కిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇండోర్ స్టేడియంను ఎస్ఐ షేక్ రజియా సుల్తానా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే విదంగా గ్రామీణ ప్రాంతంలో మండలంలో ఎక్కడ లేని విదంగా ఆర్‌వివి యాజమాన్యం స్టేడియంను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తద్వార విద్యతో పాటు క్రీడలకు ప్రాదాన్యత కల్పిస్తూ వాలీబాల్, షటిల్, భాస్కెట్ బాల్, పుట్ బాల్ తదితర క్రీడల్లో తర్పీదు పొందేవిదంగా శిక్షణ ఇవ్వడం ద్వార మానసిక ప్రశాంత కలుగుతుందన్నారు. వాటితో పాటు విద్యార్ధినులకు తైక్యాండో యుద్ధక్రీడను కూడ నేర్పించుటకు ఆర్‌వివి శ్రీకారం చుట్టారన్నారు.

ఈ విశ్రాంత పిడి గోపాలరావు, బాలిశెట్టి నాగేశ్వరరావు, కొంజేటి సురేష్ బాబు, కనగాల శ్రీనివాసరావు, బెల్లం శ్రీను, నల్లూరి భాస్కరరావు, పాఠశాల మాజీ కరస్పాండెంట్ డి. వెంకాయమ్మ, కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ గుమ్మడి నరేష్, కిషోర్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమాన్ని కుందేటి కొమ్ముగా మార్చిన కూటమి ప్రభుత్వం

**సబ్సిడి ఋణాలు సబ్ ప్లాన్ నిధులు ఇవ్వకపోవడమే సుపరిపాలన**


**సంవత్సరం పాలనపై దళిత నేత నీలం ధ్వజం**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: సబ్సిడి ఋణాలు, సబ్ ప్లాన్ నిధులు ఇవ్వకుండా దారి మళ్ళించి ఎస్సీ ఎస్టీల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం కుందేటి కొమ్ముగా మార్చిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై ధ్వజమెత్తారు. చీమకుర్తిలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ మాల కార్పొరేషన్లకు 341 కోట్లు, మాదిగ, రెల్లి కార్పోరేషన్లకు వందల కోట్ల రూపాయలు గత ఆర్ధిక సంవత్సరం 2024-25 కేటాయించారేగాని ఒక్క రూపాయి కూడా విడుదలచేయకపోవడమే కూటమి ప్రభుత్వ సుపరిపాలన అన్నారు. మరలా అదే నిధులను ఈ సంవత్సరం 2025-26 మాల,మాదిగ కార్పొరేషన్ల సబ్సిడిగా చూపిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. ఈ నోటిఫికేషన్‌లో కూడా సబ్సిడి ఋణాలు పొందటానికి బి.సిలకు, ఇతర అగ్రకులాలకు 50 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 60 సంవత్సరాలు నిర్ణయించడమే కూటమి ప్రభుత్వ సుపరిపాలన అన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 11పూలే జయంతి రోజున కాపు తదితర అగ్రకులాలలకు బిసిలతో పాటు వేల కోట్ల రూపాయలు సబ్సిడి ఋణాలు పంపిణీచేసి ఎస్సీ, ఎస్టీల నోళ్ళు కొట్టడమే సుపరిపాలన అన్నారు. తెలుగుదేశం ఎన్నికల మ్యానిఫెస్టోలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్ళకే వృద్ధాప్య పెన్షన్లు ఇస్తామని చెప్పి ఎగనామం పెట్టారన్నారు. కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా వృద్ధాప్య వితంతు పెన్షన్లు ఇవ్వకుండా పాత పెన్షన్లనే పబ్లిసిటితో మంత్రులు, ఎంఎల్ఎ లు గ్రామాల్లో ఇవ్వడం సుపరిపాలన అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్స్‌ను కూడా కూటమి ప్రభుత్వం దారిమళ్ళించి బాదితులను ఆర్ధిక అణిచివేతకు గురిచేయడమే సుపరిపాలన అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు బ్యాక్‌లాగ్ పోస్టులు నోటిఫికేషన్ ఇవ్వకపోవడం, ఎస్సీ, ఎస్టీల కులాంతర వివాహాల నిధులు నిలిపివేయడం సనాతన ధర్మ సుపరిపాలన అన్నారు. తల్లికి వందనం లాంటి లోకేష్ స్కీంకు ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల నిధులు వినియోగించడం సుపరిపాలన అన్నారు. కరేడులో మరియు కనిగిరిలో ప్రైవేట్ పరిశ్రమలకు వందల ఎకరాలు భూములు బలవంతపు సేకరణ చేసిన కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు స్మశానలకు ప్రభుత్వ భూములు కూడా మంజూరు చేయకపోవడం సుపరిపాలన అన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరిగినా ఎస్సీ, ఎస్టీ కేసులు కట్టకుండా, ఒక వేల కేసులు కట్టినా మహిళలచే బాదితులపై కౌంటర్ కేసులు కట్టడమే కూటమి ప్రభుత్వ సుపరిపాలన అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టు ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ రుణాలు సప్లై నిధులు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కె ఎఫ్‌డిసి, ఎన్‌ఎస్‌ఎఫ్‌డిసి, బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా కూటమి ప్రభుత్వం కుందేటి కొమ్ము పాలన చేస్తుందని నీలం ధ్వజమెత్తారు. మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, ఎరుకుల పోరాట సమితి నాయకులు పేరం శ్రీనివాసరావు సామాజిక ఉద్యమకారుడు పిన్నిక శ్రీను పాల్గొన్నారు.

# సొసైటీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి, ఉలవ గోపి, డైరెక్టర్ ఏడుకొండలను కలిసిన టిడిపి నాయకులు





పొదిలి, మేజర్ న్యూస్: మాదారి వారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఉప్పలపాడు సొసైటీ అధ్యక్షులు ఉలవా గోపి, మాదారిపాలెం సొసైటీ డైరెక్టర్ పుట్టా ఏడుకొండలు లను సోమవారం స్థానిక విశ్వనాథపురంలోని సొసైటీ కార్యాలయంలో టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూలమాలలు, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుడిపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ డాక్టర్ ఇమాంస, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి గౌస్ బాషా, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరావు , మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాష, ఆవులూరి కోటప్ప నాయుడు, షేక్ కాలేశా ,వెంకట్, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు,ముని శీను , టిడిపి నాయకులు ఉన్నారు.

## బార్ పాలసీపై అవగహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన బార్ పాలసీ 2025-28 గురించి ప్రకాశం జిల్లా గెజిట్ నోటిఫికేషన్ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్, ఒంగోలు గారు ఇవ్వడం జరిగింది, అందులో చీమకుర్తి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చీమకుర్తి మున్సిపాలిటీ నందు ఒక బార్(PKM/2B/22) నోటిఫైడ్ చేయడమైనది. ఆసక్తి కలిగిన వారు Http.//oc.hpfs projects.com పోర్టల్‌లో 18-08-2025 నుండి 26-08-2025 వరకు ఆన్‌లైన్‌లో ఆఫ్‌లైన్‌లో అప్లై చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగింది. చీమకుర్తి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ నందు బార్ పాలసీ గురించి స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని చీమకుర్తి ఎక్సైజ్ సీఐ ఎం. సుకన్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సజ్ ఎస్.ఐ.ఎం.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు సచివాలయంలో సర్టిఫికెట్లు పొందవచ్చు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని దివ్యంగులందరూ మీ మీ సచివాలయ పరిధిలో ఉన్నటువంటి సచివాలయ కార్యాలయం నందు ఇటీవల ప్రభుత్వ వైద్యులచే పరీక్ష నిర్వహించగా క్రొత్త పర్సంటేజీతో కూడిన వైద్య ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉన్నాయి కావున దివ్యాంగులందరూ తమ తమ పరిధిలోని సచివాలయం నందు సర్టిఫికెట్ పొందవలసిందిగా కోరడమైనది రాబోయే కాలంలో నూతనంగా జారీ చేసిన ఈ సర్టిఫికెట్ ప్రభుత్వ పథకాలకు ఉపయోగించవలసి ఉంటుంది పాత సర్టిఫికెట్లు చెల్లవు దివ్యాంగులు అందరూ గమనించగలరని చీమకుర్తి పట్టణ దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ ఒక ప్రకటనలు తెలిపారు.

## ఘనంగా తెదేపా యువ నాయకులు దంతులూరి జన్మదిన వేడుకలు



పొదిలి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు దంతలూరి వెంకట్రావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ వేడుకలకు చిన్న చెరువు ప్రెసిడెంట్ చాగంటి వెంకట్రావు ,కొల్లా నరేంద్ర రాగిపాటి అశోక్,వీరగంధం వెంకట్రావు, రాగిపాటి ఆంజనేయులు,చెన్నారెడ్డి కాటురి వెంకట్రావు,కాటూరి శివ,టిడిపి నాయకులు పాల్గొన్నారు

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,87,514లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,87,514 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా పూజాటికెట్లు ద్వారా 78,520 లడ్డుప్రసాదాలు అమ్మకం ద్వారా 29,730 శాశ్వత అన్నదాన పథకానికి 41,232 ఇతర విరాళాలు 38,032 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. శాశ్వత అన్నదాన పథకానికి కడపజిల్లా కాశినాయన మండలం ఉప్పులూరు వాస్తవ్యులు ముతుముల పీరారెడ్డి శ్రీమతి లక్ష్మీదేవి దంపతులు 10,116 రూపాయలు దేవస్థానం ధర్మకర్త కె.చినఆదినారాయణ సమక్షంలో అందజేసినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం మహాప్రాకారం నిర్మాణం పలు అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు దేవస్థానం అభివృద్ధి పనులకు దాతలు సహకరించాలని ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఇద్దరు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేసిన రోటరీ



పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆధ్వర్యంలో నాగభైరువారిపాలెంలో ఇద్దరు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులు నాగుబడి గాయత్రి, నాగుబడి తరుణశ్రీలకు రూ. 1,16,000 విలువైన రెండు లాప్టాప్ లు అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో అందజేశారు. కొల్లా సాకేత్ ఫౌండేషన్ తరపున నాగుబడి సుబ్బారావు ఆర్థిక సహాయంతో విద్యార్థినులకు వీటిని అందజేశారు. ఈ సందర్బంగా అసిస్టెంట్ గవర్నర్ నాగబైరు శ్రీనివాసరావు రోటరీ చేస్తున్న సేవలను గ్రామ ప్రజలకు వివరించారు. అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ మాట్లాడుతూ గ్రామానికి అవసరం అయిన వనరులు ఏమైనా కావాల్సివస్తే రోటరీకి తెలియజేయాలన్నారు కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, సభ్యులు పంబి సదానంద రెడ్డి, మున్నంగి వెంకటసుబ్బయ్య, కోట శ్రీనివాసరావు, గ్రామ ఇన్చార్జి సర్పంచి యాగంటి బొల్లారావు, గొట్టిపాడు సర్పంచి ధూళిపాల శ్రీనివాసరావు , గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లించాలి: కిరణ్‌కుమార్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ అన్నారు. 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో చేపట్టిరు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, వర కుమారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పేరుకుపోయిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారపు శెట్టి రామ్మోహన్ రావు, రాంభూపాల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత, మానస, కోశాధికారి రంగారెడ్డి, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటార్ శ్రీనివాసరావు, వైద్య శాఖ సిబ్బంది రవి, రాజా, రాజకుమారి, సులేమాన్, శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మనోజ్ పాల్గొన్నారు.

## పొదిలిలో నూతన బార్ ఏర్పాటుకు అనుమతి



పొదిలి, మేజర్‌న్యూస్: నూతన బార్ ఏర్పాటుకు ఈనెల 18వ తేదీ నుండి 26 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సోమవారం ఎక్స్చేంజ్ సిఐ టి అరుణకుమారి అప్లికేషన్ దారులు రూ. 5లక్షల10వేలు చలానా తీయాల్సి ఉంటుందన్నారు. బార్ డ్రా తీసేందుకు కనీసం నాలుగు అప్లికేషన్లు రావాల్సి ఉంటుందన్నారు. ఆగస్టు 28న ఒంగోలు అంబేద్కర్ భవన్లో డ్రా తీయడం జరు గుతుందన్నారు. డ్రాలో బార్ దక్కించుకున్న వారు మొదటి సంవత్సరం. 35 లక్షలు, రెండో సంవత్సరం. 38.50లక్షలు, మూడో సంవత్స రం 42పాయింట్ 35లక్షలు చెల్లించాల్సి ఆరుకిస్తీలుగా ఉంటుందని తెలిపారు.

## విద్యాసామగ్రి పంపిణీ



చీమకుర్తి, మేజర్ న్యూస్: మండలంలోని అయ్యవ్వరాజుపాలెం గ్రామంలో మండల వైసీపీ ఉపాధ్యక్షుడు చీదర్ల శేష తండ్రి చీదర్ల పెద్ద యోగయ్య 4వ వర్ధంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ పాఠశాలలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు వైసిపి మండల నాయకులు చిన్నపరెడ్డి మస్తాన్ రెడ్డి తదితరులతో కలసి విద్యా సామాగ్రి పంపిణీ చేశారు.

# లయన్స్ క్లబ్ సేవలకు సహకారం అందిస్తాం

**పి4 పథకంలో క్లబ్ సభ్యులు భాగస్వాములు కావాలి - బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా నిలవాలి**

**ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పిలుపు**

**లయన్స్ క్లబ్ ఒంగోలు నూతన అధ్యక్షునిగా కె.కె కంప్యూటర్స్ అధినేత రవీంద్ర ప్రమాణ స్వీకారం**







ఒంగోలు, మేజర్‌న్యూస్ :లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు నూతన అధ్యక్షునిగా కె.కె కంప్యూటర్స్ అధినేత రవీంధ్ర ప్రమాణ స్వీకారం సోమవారం సాయంత్రం నగరంలోని కృష్ణ ప్రియ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. అధ్యక్షులు డా. ఉమపతి చౌదరి నుండి నూతన అధ్యక్షునిగా రవీంధ్ర బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యఅతిథిగా ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ హాజరైయ్యారు. లయన్స్ క్లబ్ సభ్యులు ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన పి-4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శ కులుగా ఉండాలని కోరారు. సేవా కార్యక్రమాలకు తాను సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. లయన్స్ క్లబ్‌కు సభ్యులు కోరిన విధంగా స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ సీతారామయ్య మాట్లాడుతూ హాస్పటిల్ ద్వారా అన్నీ రకాలైన వైద్యులతో మాట్లాడి మెడికల్ క్యాంపులకు సహకరిస్తానని తెలిపారు. లయన్స్ డిస్ట్రిక్ట్ 316 గవర్నర్‌గా ఎంపికైన సిహెచ్ హరిప్రసాద్‌ని సభ్యులు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నామినేని మోహన్‌రావు, విజయ కుమార్‌రెడ్డి, విజయచంద్, ఆర్.లక్ష్మీ నారాయణ, చావా ప్రకాష్, మురళీకృష్ణ, ఏ. విష్ణు వర్ధన్‌రావు, నిమ్మలగడ్డ వెంకటేశ్వరరావు, రవి కుమార్, ఎన్. రామకృష్ణ, అద్దంకి శ్రీనివాసరావు, ప్రసన్న తదితరులు ఉన్నారు.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు, ఇతర పరికరాల దగ్గర గుమికూడకండి, తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్, ఆఫ్ చేయకండి, ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్తపడండి, వర్షాకాలంలో ఇంటి వద్ద ఇనుప రాడ్లు, సిమెంట్ రాడ్లు, టిన్ షీట్లు వంటివి బహిరంగ ప్రదేశాల్లో ఉంచకండి, ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకవద్దు, వెంటనే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వండి, వర్షంలో తెగి పడిన తీగలు, చెట్లపై పడివున్నా, వాహనాలపై పడివున్నా దగ్గరగా వెళ్లవద్దు, తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే 1912 నంబర్‌కి సమాచారం ఇవ్వండి, ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోండి, వర్షపు నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దు, విద్యుత్ తీగలు, స్తంభాల దగ్గర గుడారాలు, షెడ్‌లు, టెంట్లు వేశాకూడదు, పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఆడకూడదు, వర్షాకాలంలో ఇంటి లోపలికి వచ్చే కరెంట్ షాక్‌లను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోండి, ఇంటిలో ఫ్యూజ్ లైన్లు సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోండి, తడి బట్టలు, తడి చేతులతో విద్యుత్ తీగలు, స్విచ్‌లను తాకవద్దు, వర్షాకాలంలో మోటార్ వాడకం తగ్గించాలి.

## మండలంలో బ్లాక్, వైట్ బర్లీ పోగాకు నిషేధం: ఏవో

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలంలో ఈ ఏడాది వైట్, బ్లాక్‌బర్లీ పొగాకు సాగును పూర్తిగా నిషేధించినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించినట్లు మండల ఏవో చంద్రశేఖర్ తెలిపారు. ఇ సందర్భం గా ఏవో ఓ ప్రకటలో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ, లాభదాయక పంటలపై దృష్టి సారించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా పంట సాగు చేస్తే వ్యవసాయ శాఖ అధికారులు పంటను ధ్వంసం చేయడంతో పాటు చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

## రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా మట్టుపల్లి



నాగులవ్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా మట్టుపల్లి శ్రీనివాసరావు సోమవారం ఉదయం 10:20 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొందర్ ఉప్పలపాటి వెంకటరత్నం, పొన్నూరు జగదీష్‌లు వ్యవహరించారు. ముందుగా వేదమంత్రాల నడుమ పొన్నూరు జగదీష్‌కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షులను అభినందించిన దర్శి టిడిపి శ్రేణులు



దర్శి, మేజర్‌న్యూస్: నూతనంగా నియమించబడ్డ దర్శి సొసైటీ అధ్యక్షులు కలువకొలను చంద్రశేఖర్ బాబు (శేఖర్ పంతులు) బాధ్యతలు తీసుకున్న సందర్బంగా సోమవారం వారి ఆఫీస్ నందు శేఖర్ పంతులుని, తూర్పు వెంకటాపురం సొసైటీ అధ్యక్షులు దామా కృష్ణాని టిడిపి శ్రేణులు అభినందించారు. నూతన సొసైటీ అధ్యక్షులు శేఖర్ పంతులు, దామ కృష్ణను ఘనంగా సన్మానించారు. సొసైటీ పర్సన్ ఇన్చార్జిలను దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, కొట్టె మల్లి, యస్. వి. రామయ్య, కర్ణ శ్రీను, కల్లూరి సుబ్బు, బత్తుల శ్రీనాధ్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## నూతన గృహ ప్రవేశంలో తిరుపతిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వాలిచెర్ల గ్రామంలోని కోళ్లమూడి శివశంకర్‌రెడ్డి నూతన గృహప్రవేశ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, గాయం తిరుపాల్‌రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర, తిరుపతిరెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో మిగిలిపోయిన సీట్లు భర్తీ చేయాలి



కంభం, మేజర్‌న్యూస్: ఒంగోలు జాయింట్ కలెక్టర్ గోపాల్ కృష్ణకు సోమవారం షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కాటమల చెన్నకేశవులు వినతిపత్రం అందజేశారు. షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న అంబేద్కర్ జాతీయ రత్న కాటమాల చెన్నకేశవరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో రాష్ట్రాధికారులు, జిల్లా అధికారుల నిర్లక్ష్యంతో, ముందస్తు ప్రణాళికలు సరిగా లేకపోవడం వలన ఎస్సీ బాలబాలికల సీట్స్ వేలాదిగా మిగిలినవి ఒక ప్రకాశం జిల్లాలోనే 396 సీట్స్ మిగిలినవి పేద దళితుల పిల్లలకి అధికారం నిర్లక్ష్యం వలన చదువు దూరమవుతుంది. జూన్ నెలలో బాలబాలికలు, వారి తల్లిదండ్రులు ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సీట్స్ కొరకు అన్ని జిల్లాల్లో ప్రతి గురుకుల పాఠశాలల చుట్టూ తిరిగినా ప్రిన్సిపల్ సీట్స్ లేవు పైగా మా చేతులో ఏమి లేదు అంతా రాష్ట్ర అధికారులు కార్యదర్శి సెలెక్ట్ చేయాలి అని వారిని వెనక్కి పంపడం జరుగుతుంది. ఆ టైంలో పిల్లల అడ్మిషన్స్ టైం అయిపోతుందని ఎక్కడో ఒకచోట చేర్పించడం లేదా శక్తి లేని పేద పిల్లల తల్లిదండ్రులు చదువు మాన్పించడం జరుగుతుంది. ఇది చాలా అన్యాయం కనుక కనీసం వచ్చే విద్యా సంవత్సరం అయినా ముందుగా సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మరియు జిల్లా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి జిల్లా అధికారులకు, పాఠశాల ప్రిన్సిపల్స్‌కి అధికారాలు ఇచ్చి ప్రతి జిల్లాలో సీట్స్ మిగలకుండా ఎస్సీ బాల బాలికల కు సరైన న్యాయం చేయాలని మా రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేయుచున్నాము. అలాగే సీట్స్ మిగిలిపో వడానికి కారణం ఏ స్థాయి అధికారులు కారణమ య్యారు. మరల ఇలాంటి తప్పులు జరగకుండా ఉండాలంటే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయుచున్నాము. ఈ విషయాలపై తలలో సాంఘిక సంక్షేమ రాష్ట్ర ముఖ్య కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందించి ఎంక్వయిరీ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో పలు ఎరువుల దుకాణాలను స్థానిక మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద్ రావు తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్ ఈపాస్ మిషను ఉన్న నిల్వలు ఖచ్చితంగా తెలిపే విధం గా బోర్డు మీద రాయాలని దుకా ణదారులకు తెలిపారు. అన్ని రకాల ఎరువులు రైతులకు అం దుబాటులో ఉంచాలని అలాగే రైతు సేవ కేంద్రాల్లో కూడా అన్ని రకాల ఎరువులు ప్రభుత్వం సరఫరా చేస్తుం దని ఆయన అన్నారు. దుకాణదారులు తప్పనిసరిగా ఎరు వులు నిల్వ పట్టిక సూచించాలని లేకపోతే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన దుకాణదారులకు తెలిపారు.



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

రేపల్లె మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో అనారోగ్యానికి గురై చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతుందని చెప్పారు. చెక్కులు పంపిణీ చేసిన వారిలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేశ్, టీడీపి నాయకులు ఉన్నారు.

## ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణతోనే అధిక ఆదాయం



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణతోనే అధిక ఆదాయం సాధ్యమని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎ్రపా యిము తెలిపారు. బొమ్మనంపాడు రైతు సేవా కేంద్రం వద్ద "ఆత్మ" ప్రకాశం జిల్లా సౌజన్యంతో డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచా లకులు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ యాంత్రిక రణలో భాగంగా మందుల పిచికారీ లో కిసాన్ డ్రోన్ లు విప్లవాత్మక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ మండలంలో 5 కిసాన్ డ్రోన్లు 39.20 లక్షల రాయితీ పై అందించినట్లు తెలిపారు. డ్రోన్ పనిచేసే విధానం డ్రోగో కంపెనీ ప్రతినిధి లీలాకుమార్ వివరించారు. కార్యక్రమంలో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు మాట్లాడుతూ ఆత్మ ఆధ్వర్యంలో కొత్త వంగడాలు ప్రోత్సాహం, నూతన వ్యవసాయ విధానాల పై శిక్షణ, క్షేత్ర ప్రదర్శన ,క్షేత్ర సందర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ ఏ.టీ.యం కోట రామిరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు జాగర్లమూడి దినేష్ సాయి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, నాగులపాడు సొసైటీ అధ్యక్షుడు ఏనుగంటి వెంకట్రామయ్య, కామే పల్లి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చులకు షాలెంరాజు ఆర్థిక సాయం



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: వేమూరు మండలంలోని చావలి గ్రామంలో అనారోగ్య కారణా లతో నల్లూరి గురవయ్య భార్య అన్నమ్మ (80)ఆదివారం రాత్రి మృతి చెందగా విషయం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు మృతదేహాన్ని సంద ర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. మృతు రాలి మట్టి ఖర్చులు నిమిత్తం ఐదు వేల రూపా యల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అయితే గతంలో మృతురాలి కుటుంబానికి తన సొంత ఖర్చులతో పక్కా గృహ నిర్మాణం చేయించడం జరిగిందని బాధ్య తలు గుర్తు చేసుకున్నారు. పేద వర్గాలకు అం డగా నిలుస్తున్న డాక్టర్ కైతేపల్లి షాలెం రాజుకు పలు వురు ధన్యవాదాలు తెలియజే శారు. ఆయనతో పాటు గ్రామస్తులు కూచిపూడి సురేష్,గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు బందెల కోటయ్య, పెరవలి మస్తాన్,అనిల్ తదితరులు ఉన్నారు.

# బైక్ చోరీలకు పాల్పడుతున్న మైనర్‌లు అరెస్టు

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు స్టేషన్లలో కేసులు
- దొంగతనం కేసులు చేధించిన రేపల్లె పోలీసులు
- రూ.9.60 లక్షల విలువైన 10 బైకులు స్వాధీనం



రేపల్లె మేజర్ న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన బైక్ దొంగతనాల కేసులను రేపల్లె పోలీసులు ఛేదించి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. వరుస బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు మైనర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.9.60 లక్షల విలువైన 10 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ శ్రీనివాసరావు కేసుల వివరాలను వెల్లడించారు. ఈ నెల 12వ తేదీన పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్ లో టొరా కృష్ణా తన యుక్క ఏపీ 07 సీఎల్ 4493 పల్సర్ మోటర్ సైకిల్ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని చేసిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. పెనుమూడి హైవే వద్ద వాహనముల తనికీలు చేస్తుండగా అనుమానా స్పదంగా బైక్ పై సంచరిస్తున్న ముగ్గురు మైనర్ల ను అదుపు లోనికి తీసుకొని విచారించగా పలు కేసుల లో నేరము చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. రేపల్లె, వేమూరు, మంగళగిరి, తాడేపల్లి, చందోలు, చెరుకుపల్లి, చిలకలూరిపేట నిజాంపట్నం, కొల్లిపర తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో బైకులు దొంగతనం చేసినట్టు అంగీకరించారని తెలిపారు. మైనర్ బాలురు చిన్నతనము నుండి చెడు అలవాట్లకు బానిసలై సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో తాళము వేసి ఉన్న మోటార్ సైకిల్ ను తాళము లేకుండా ఎలా స్టార్ట్ చేయవచ్చు నేది యూట్యూబ్ లో చూసి నేరాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించారని చెప్పారు. ముగ్గురికి గత నేర చరిత్ర లేదన్నారు. ఈ కేసు ఛేదనలో రే పోలీసుల కృషిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తారని, ఇటువంటి నేరాలకు పాల్పడే వారికి కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐ రాజ శేఖర్, సిబ్బంది రాంబాబు, వీరంజనేయులు, పూర్ణచంద్రరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.



## రిపోర్టర్ ఖాజాను పరామర్శించిన కృష్ణకిషోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ రిపోర్టర్ షేక్ ఖాజా ఆదివారం సాయంత్రం రోడ్డుపై ప్రమాదవశాత్తు వాహనం ఢీ కొనటంతో తన కుడి కాలికి తీవ్ర గాయమైంది. వైద్యశాలలో చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకొనుచుండగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి వారిని పరామర్శించారు. సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించి త్వరగా కోలుకోవాలన్నారు. వారితో పాటు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి, షేక్ మహమ్మద్ రఫీ, కొండలు, మానం ప్రభాకర్, పల్లె పుల్లారెడ్డి, సుండి రమణ, తుమ్మలచెంట వెంకట సుబ్బయ్య, ఆర్‌టివి రామకృష్ణారెడ్డి, ప్రజాశక్తి గిరి, రామకృష్ణ తదితర పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## మొబైల్ షాపును ప్రారంభించిన కృష్ణకిషోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో పట్టణానికి చెందిన ముద్దార్స్ అజయ్ నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్ షాప్‌ను గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు. సరికొత్త మొబైల్స్ లో ప్రారంభించిన మొబైల్ షాప్ పరిశీలించి మంచి లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మండ్ల శ్రీనివాసులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రపాటివారిపాలెం గ్రామానికి చెందిన యానం శీను లివర్ ఆరోగ్య సమస్య వల్ల హైదరాబాద్ స్టార్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద రూ.1,10,000లు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దర్శి వారి నివాసంలో చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, కొర్రపాటి రామయ్య, గాడిపర్తి లక్ష్మీనారాయణ, షేక్ సైదా వలి పాల్గొన్నారు.



## విద్యార్థులకు కంటి పరీక్షలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగువారి పాలెం గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల( ఏఏ)లో సోమవారం విద్యా ర్థులకు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహిం చారు. కంటి సమస్యలున్న బాల బాలికలకు కంటి అద్దాలు ఇవ్వటం జరుగు తుందని, శస్త్ర చికిత్స అవసరమైన వారికి పెద్ద హాస్పిటల్ కి పంపించి శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. ఏఎన్ఎం సుజాత తెలిపారు. సుజాత, సిహెచ్ఓ ప్రభావతి ఆ శావర్కర్స్ అంజమ్మ, శ్రీదేవి, ప్రధానోపాధ్యా యులు పోలరెడ్డి సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు వరకాల మస్తాను విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించిన నూతన ఆలయాల చైర్మన్‌లు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు లోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్‌కుమార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం సంతనూతలపాడు మాజీసర్పంచ్ టిడిపి బాపట్ల పార్లమెంట్ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు ఆధ్వర్యంలో సంతనూతలపాడు చెన్నకేశవ, త్రిపురాంతక స్వామి వారి ఆలయాల నూతన చైర్మన్‌లు దుంపా సుబ్బారెడ్డి, శిఘాకొల్లి ఉమామహేశ్వరరావు, కమిటీ డైరెక్టర్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలసి గజమాలతో సత్కరించారు. ముఖ్యంగా ఇందుకు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు, నూతన ఆలయాల పాలకవర్గం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.వి. శ్రీలత సురేష్, డైరెక్టర్లు కొత్తపల్లి పద్మావతి, పులి మల్లేశ్వరి, టిడిపి నాయకులు షేక్ నాయబ్, పబ్లిశెట్టి శ్రీనివాసరావు, ఎం.రామ కృష్ణారెడ్డి, వాసేపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, నారాయణ, షేక్ కాలేశా, బిక్షాలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి : గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: అంగన్వాడి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు పౌష్టికాహారం అందించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. దరిశి ఐసిడిఎస్ సిడిపిఓ పరిమళ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు ఆహారం అందించాలని కోరారు అదేవిధంగా గర్భిణీలకు బాలింతలకు ప్రభుత్వం పౌష్టికాహారంను సక్రమంగా అందించాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలు వచ్చే పిల్లలకు క్రమశిక్షణను నేర్పించాలని కోరారు. డాక్టర్ లక్ష్మిని సిడిపిఓ సన్మానించారు. ఈ



కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు అనురాధ, సునీత, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచార నిందితుడు బ్రహ్మయ్యను వెంటనే అరెస్టు చేయాలి

**బాధితులతో కలిసి సుజన్ మాదిగ ఆందోళన, 'మీకోసం'లో వినతి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: దొండపాడు గ్రామానికి చెందిన 40సంవత్సరాల దొండపాటి బ్రహ్మయ్య అదే గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం చేసి పది రోజులు అయినప్పటికీ ముద్దాయిని అరెస్టు చేయకపోవడం అత్యంత బాధాకరమని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ అన్నారు. ఒకపక్క సాక్షాత్తు జిల్లా కలెక్టర్ బాల్యవివాహాలపై బాలికలపై జరుగుతున్న హత్యాచారాలు, మానభంగాల విషయంపై, స్పష్టంగా బాధితుల పక్షాన నిలబడాలని చెప్తుంటే, చిన్న మైనర్ బాలికపై అత్యాచారం చేసి పది రోజులు అవుతున్నప్పటికీ, అతనిపై చర్యలు తీసుకోకపోవడం, సభ్య సమాజం తలదించుకునేలా ఉందని సుజన్ మాదిగ అన్నారు. ఈరోజు స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌ని బాధిత బాలిక కుటుంబ సభ్యులతో కలిసి వినతిపత్రం ఇచ్చి మాట్లాడటం జరిగిందన్నారు. వెంటనే జిల్లా జాయింట్ కలెక్టర్ దర్శి డిఎస్పితో మాట్లాడి కేసు విషయాలు తెలుసుకొని వెంటనే ముద్దాయిని అరెస్టు చేయాలని ధైర్యాన్ని ఇవ్వాలని చెప్పారు. ఇప్పటికైనా పోలీసులు బాధితుల పక్షాన నిలబడాలని వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారి తల్లిదండ్రులతో పాటు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాజు మాదిగ, మాదిగ సంక్షేమ పోరాట సమితి బాపట్ల జిల్లా అధ్యక్షులు జయరాజు మాదిగ, మాదిగ సంక్షేమ పోరాట సమితి ప్రతినిధులు శేషారావు మాదిగ, ఐజాక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**– 'మీకోసం'లో జేసి గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కారించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలక్రిష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్ రెడ్డి, కుమార్, జాన్సన్‌లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకదృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# 'విద్యార్థులారా చెడు నడతలు నడవద్దు' పాటను ఆవిష్కరించిన ఎస్పీ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులు, యువతనేటి సమాజంలో ఎదుర్కొంటున్న మాదకద్రవ్యాలు, బెట్టింగులు, ఆత్మహత్యలు మరియు ర్యాగింగ్ వంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై 'విద్యార్థుల్లారా చెడు నడతలు నడవద్దు' అనే పాటను స్వీయరచన, స్వరకల్పన చేసిన డోలా. శ్యామలాదేవి, స్కూల్ అసిస్టెంట్ పిడి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురం సోమవారం ఎస్పీ కార్యాలయంలో ప్రకాశం జిల్లాఎస్పీ ఏ.ఆర్.దామోదర్ పాటసిడీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత నేటి సమాజంలో ఎదుర్కొంటున్న మాదకద్రవ్యాల వాడకం, బెట్టింగ్, ర్యాగింగ్, ప్రేమలో మోసాలు, ఆత్మహత్యలు వంటి దుష్పరిణామాలపై సమగ్ర అవగాహన అవసరమని తెలిపారు. ఈ ఆవిష్కరణలో ఐటికోర్ సీఐ వి.సూర్యనారాయణ, మార్కాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు జివెల్ రమేష్, సయ్యద్ సమీవుల్లా, ఆర్. శ్రీను పాల్గొన్నారు.

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన జనసేన రాష్ట్ర నాయకులు, భీమిలి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పంచకర్ల సందీప్ ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా సోమవారం పొదిలి జనసేన నాయకులు హల్చల్ జహీర్, నాగార్జున అర్జున్ యాదవ్, మదర్ వలిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొదిలి జనసేన నాయకులు హల్చల్ జహీర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ పంచకర్ల సందీప్ మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# అర్హత గల దివ్యాంగుల పెన్షన్‌ను కూటమి ప్రభుత్వం తొలగించదు

**టిడిపి రాష్ట్రవిభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి**


కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, అర్హత గల ఏ ఒక్క దివ్యాంగుడికి చెందిన పెన్షన్ నిలిపివేయబోమని టీడీపీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి స్పష్టం చేశారు. సోమవారం కనిగిరి అమరావతి మైదానంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019-24లో వైఎస్సార్‌సీపీ పాలనలో అనర్హులు దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్లు




పొందారని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా 2025 జనవరి నుంచి జూలై వరకు ప్రభుత్వం పెన్షన్ల వెరిఫికేషన్ చేపట్టిందని తెలిపారు. వెరిఫికేషన్‌లో 85శాతం కంటే తక్కువ అంగ వైకల్యం ఉన్నవారికి రూ.15వేలు పెన్షన్ స్థానంలో రూ.6వేలు చెల్లిస్తున్నట్లు, 40శాతం కంటే తక్కువ అంగవైకల్యం ఉన్నవారికి దివ్యాంగుల పెన్షన్ నిలిపివేసి, 60ఏళ్లు దాటినవారికి రూ.4వేలు వృద్ధాప్య పెన్షన్ కేటాయిస్తున్నట్లు వివరించారు. రీ వెరిఫికేషన్‌లో అర్హత నిర్ధారించబడితే మళ్లీ పెన్షన్ పునరుద్ధరించుకునే అవకాశముందని ప్రభాకర్ చౌదరి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కొత్త సర్టిఫికెట్ అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ పత్రికా సమావేశంలో టీడీపీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల నాయకులు కందుల యలమంద, జాలపాటి తిరుపతి, చీర్ల మాల్యాద్రి పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో గాయం తిరుపతిరెడ్డి

హనుమంతునిపాడు,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బొజ్జ సుధాకర్ కుమారుని వివాహ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, గాయం సుబ్బయ్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హాజీపురం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పారిశుధ్యం లోపించకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలో వర్షాలు, వరదల దృష్ట్యా వార్డుల నందు చేపట్టవలసిన పారిశుధ్య పనులను గురించి ప్రజారోగ్య విభాగ అధికారులతో, సిబ్బందితో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి మాట్లాడారు. వార్డుల నందు మురుగునీరు ఎక్కడా కూడాను నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖాళీ స్థలములను గుర్తించి సదరు యజమానులకు నోటీసులు జారీ చేసి పిచ్చి మొక్కలు పెరగకుండా, నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గృహ సముదాయాల మధ్య ఖాళీ స్థలములలో నీరు నిలిచిన దృష్ట్యా దోమల లార్వా వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ ఉంచాలని, యాంటీ లార్వాల్ పిచికారి చేపట్టాలని అన్నారు. వార్డుల నందు డ్రైనేజీ పూడికలు వేగవంతం చేయాలని ఆదేశించారు. వార్డుల నందు ప్రతిరోజు ఫాగింగ్ చేపట్టాలన్నారు. కమిషనరు ఆదేశాలను అనుసరించి ఈ రోజు విజయలక్ష్మి పురం, పెయింటర్స్ కాలనీ, వివేకానంద కాలనీ గృహ సముదాయాల మధ్య ఖాళీ స్థలములలో నిలిచిన నీటి నందు దోమల లార్వా వృద్ధి చెందకుండా వివేకానంద కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం డాక్టర్.త్రివేణి, శానిటరీ ఇన్స్పెక్టర్ సి. హెచ్.కరుణా ఆధ్వర్యంలో ఆయిల్ బాల్స్, యాంటీ లార్వాల్ పిచికారి చేయడం జరిగినది. అనంతరం ఇంజనీరింగ్ విభాగ సిబ్బందితో మాట్లాడారు. పట్టణమునకు సరఫరా అయ్యే త్రాగునీటికి క్లోరిన్ పరీక్షలను తప్పక నిర్వహించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాలన్నారు. పైపులైను లీకేజీలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన సరి చేయాలన్నారు. ప్రమాదకర సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.



## అధిక వర్షాలకు కంది, పత్తి రైతులు తగు చర్యలు తీసుకోవాలి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలం వ్యవసాయ అధికారిని కే.బుజ్జి బాయ్ నికరంపల్లి, వేములకోట గ్రామములలో క్షేత్ర సందర్శన చేశారు. రెండు రోజుల నుంచి ఎడతెరపిలేని వర్షాలు పడుతున్న కారణంగా కంది, పత్తి పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి రైతులకు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉండి డబ్బులు పడని వారు మీ పరిధిలోని రైతు సేవ కేంద్రానికి వెళ్లి సమస్య తెలుసుకొని ఎన్పీసీఎల్ ఇనాక్టివ్ అయితే సంబంధిత బ్యాంకుకు వెళ్లి ఆక్టివ్ చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. పిఎం కిసాన్ ఈకేవైసీ పెండింగ్ మొత్తం 25 మంది ఉన్నారు. వీరు వి.ఎ.ఏ లాగిన్‌లో ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా సూచించారు.



## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ అన్నారు. సోమవారం సిఎస్ బస్టాండు కూడలి వద్ద రహదారిపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ ఆటంకం కలిగిస్తున్న పలువురు వాహనదారులు అదేవిధంగా దుకాణాల నిర్వాహకులకు ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ ఎవరైనా రహదారిమీదకు వచ్చి వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆటోలు, జీపులు, బస్సులు కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో ఉంచాలని పండ్లు, కూరగాయలు, టిఫిన్ బండ్లు రోడ్డు మీదకు రాకుండా నిర్వహించుకోవాలని ఎవరైనా ప్రభుత్వ సూచనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి జరిమానాలు విధించనున్నట్లు యస్ఐ తెలిపారు.

## 20న విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు

అద్దంకి మేజర్ న్యూస్. కొరిసపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో ఈనెల 21వ తేదీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు వినియోగదారుల అదాలత్ మరియు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అద్దంకి ఈ. ఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆధ్వర్యంలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు జరుగుతున్న ఈ కార్యక్రమానికి విశ్రాంత జిల్లా జడ్జి సి జి ఆర్ ఎఫ్ చైర్పర్సన్ విక్టర్ ఇమ్మానుయేలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సదస్సు నందు విద్యుత్ బిల్లులలో తేడాలు, వోల్టేజ్ సమస్యలు మరియు ఇతర విద్యుత్ సమస్యలకు సంబంధించి దీర్ఘకాలంగా పరిష్కారం కానటువంటి విద్యుత్ సమస్యలపై వినతులు స్వీకరించి తక్షణం పరిష్కరించబడును.

## జవహర్ నవోదయలో క్లస్టర్ లెవెల్ కళా ఉత్సవ్





తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వాలపాడు గ్రామంలో గల జవహర్ నవోదయ 2 పాఠశాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గల 19 నవోదయ పాఠశాల విద్యార్థి విద్యార్థినులకు కళాఉత్సవ్ కార్యక్రమం సోమవారం పాఠశాలలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రాహ్మణందారెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డివి నారాయణ రావు ప్రారంభించగా సభా అధ్యక్షతగా మార్కాపురం సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.మధుసూదన్ రావు వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా విచ్చేసిన మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డివి నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రకృతిని కాపాడుకుంటూ, హరితవారంపై శ్రద్ధ వహిస్తూ స్వచ్ఛ భారత్ నెలకొలపాలని, విద్యార్థులు విలువలతో బ్రతుకుతూ విద్యలో రానిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దేశానికీ దేశ అభివృద్ధికి తొడ్పడాలని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు అన్యాయం



టంగుటూరు, మేజర్‌న్యూస్: చలో కరేడు కార్యక్రమంలో పాల్గొన వచ్చిన వామపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయటం అన్యాయమని సిపిఎం నాయకులు రాము, వి మోజెస్ పేర్కొన్నారు. ఇండోస్పోల్ కంపెనీ కోసం కూటమి ప్రభుత్వం కరేడు గ్రామంలో దౌర్జన్యంగా రైతులు నుండి భూమిని సేకరించడానికి నిరసిస్తూ అఖిలపక్ష రైతు సంఘాలు సోమవారం కరేడులో నిరసన తెలుపటం కోసం పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనిన వామపక్ష పార్టీ నాయకులను, కార్యకర్తలలో కరేడు ర్యాంపు వద్ద పోలీసులరెస్ట్ చేసి కందుకూరు, ఒలేటివారిపాలెం పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కరేడు గ్రామస్తుల ఆవేదన అర్థం చేసుకొని అక్రమంగా భూములను దౌర్జన్యం లాగుకోకుండా ఇండోసోల్ కంపెనీకి వేరే ఒక చోట భూములు ఇచ్చి కరేడు గ్రామస్తులకు న్యాయం చేయాలని తెలిపారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టంగుటూరు ట్రంకు రోడ్డు వద్ద కరేడు అక్రమ అరెస్టులకు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వామపక్ష నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుందేరు కాలువకు అధికారులు మరమ్మతులు చేయాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: కుందేరు పారుదల సక్రమంగా లేకపోవడం వలన చుట్టుపక్కల పంట పొలాలు మునిగిపోతున్నాయని చీరాల రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కుందేరు, కుందేరు పక్కన పంట పొలాలను రమణారెడ్డి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుందేరు మురుగునీరు పారుదల సక్రమంగా కాకపోవడం వలన వందలాది ఎకరాలు అకాల వర్షాలకి నీట మునుగుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా తోటవారి పాలెం, కావూరివారిపాలెం ప్రాంతాలలో ఈ సమస్య అధికంగా ఉంద న్నారు. సంబంధిత అధికారులు కుందేరు పారుదల సక్రమంగా చేపడితే పంట పొలా లను వరదల భారీ నుండి కాపాడుకోవచ్చు అన్నారు. మరో పక్క కుందేరు ప్రభావంతో హాలో తట్టు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని ఆరోపించారు.

## సిపిఎం నేత శ్రీనివాసరావు అరెస్టు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావును పోలీసులు మండలంలోని కరేడు ర్యాంప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. కరేడులో సోమవారం సిపిఎం అనుబంధ రైతు సంఘం నిర్వహించిన గ్రామసభలో పాల్గొనేందుకు ఆయన వెళుతుండగా పోలీసులు అడ్డుపడి అదుపులో కి తీసుకున్నారు. ఇండోసోల్ సోలార్ పరిశ్రమ కోసం కరే డులో జరుగుతున్న భూసేకరణకు వ్యతిరేకంగా రైతు సంఘం అక్కడ గ్రామసభ నిర్వహించింది. ముందస్తు అనుమతి లేకుండా ఆ సభలో పాల్గొనేందుకు వెళ్తున్నారన్న కారణంతో పోలీసులు శ్రీనివాసరావును జాతీయ రహదారిపై ఉన్న కరేడు ర్యాంపు వద్ద అడ్డుకున్నారు. ఆయనతో పాటు నెల్లూరు జిల్లా సిపిఎం కార్యదర్శి మూల రమేష్ తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారందరినీ పోలీసులు వలేటివారిపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.


# చీరాల కారంచేడు రోడ్‌లో రోడ్డు ప్రమాదం

- ఎదురెదురుగా ఢీ కొనన్న బైకు ఆటో
- పలువురుకి గాయాలు

ఏరియా వైద్యశాలకు తరలింపు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఆటో ద్విచక్ర వాహనం రెండు ఎదురుదురుగా ప్రయాణిస్తూ ఢీకొనడంతో ఇరువురికి గాయాలైన సంఘటన చీరాల మండలం కారంచేడు రహదారిలో ఫ్రైడ్ ఇంటర్నేషనల్ స్కూల్ సమీపంలో సోమవారం రాత్రి జరిగింది. అందిన వివరాల మేరకు చీరాల మండలం ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ వద్ద ఆంజనేయస్వామి గుడి సమీపంలో నివాసం ఉంటున్న పలువురు గుంటూరు జిల్లా కాకాని తోటలో జరిగే ప్రార్థనా మందిరముకు కుటుంబ సభ్యులతో కలసి ఆటోలో వెళ్లి పర్చూరు వైపు నుంచి చీరాలకు తిరిగి వస్తున్నారు. అయితే అదే సమయంలో కారంచేడు మాస్కు బజారు నివాసం ఉంటున్న విజయలక్ష్మి కొడుకు వేణు గోపాల్‌తో కలసి చీరాలలో సెల్ ఫోన్ కొనుగోలు చేసుకొని తిరిగి కారంచేడుకు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూన్నారు. ఈ నేపథ్యంలో ఈ రెండు వాహనాలు ఫ్రైడ్ స్కూల్ సమీపంలో ప్రమాదవశాత్తు ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటో పక్కనే ఉన్న పంట కాలవలోకి దూసుకు వెళ్ళింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న దివ్య, ద్వారాక, దిబోరలకు ఆటో డ్రైవర్ మురళి కృష్ణ కు గాయాలు అయ్యాయి. అయితే ఆటోలు పలువురు చిన్ని పిల్లలు కూడా ఉన్నారని తృటిలో ప్రమాదం తప్పిందని క్షతగాత్రులు అంటున్నారు. కాగా ద్విచక్ర వాహనంపై ఉన్న తల్లి విజయలక్ష్మికు గాయాలు కాగా కొడుకు వేణుగోపాల్ కంటిలో తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం గమనించిన స్థానికులు 108 వాహానానికి సమాచారం అందించగా సిబ్బంది చికిత్స నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు క్షతగాత్రులకు వైద్య సేవలు అందించారు. అయితే వేణుగోపాల్ కంటికి తీవ్ర గాయం కావడంతో పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలకు బంధువులు తరలించారు. జరిగిన ఘటనపై సమాచారం అందుకున్న అవుట్ పోస్ట్ పోలీసులు క్షతగాత్రుల వద్ద వివరాలు సేకరించారు.



## దివ్యాంగులకు సదరన్ సరిఫికెట్లు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొలలపూడి సచివాలయంలో సోమవారం వికలాంగులకు సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ సదరన్ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సర్టిఫికెట్లు వలన వికలాంగులు పెన్షన్లు, బస్సులో రాయితీలు, రైల్వేలో రాయితీలు తదితర సంక్షేమ పథకాలు పొందవచ్చు అని సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కవరం కార్యదర్శి సుజన్ రూత్, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ పావని, యల్లమంద తదితరులు పాల్గొన్నారు.

# 25వ రోజు కామాక్షి అమ్మవారి శ్రావణమాస పూజలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:మండల కేంద్రం భట్టిప్రోలు శ్రావణమాసం 25వ రోజు సోమవారం అడిగోపుల రూపానందం-రాజేశ్వరి దంపతుల గృహములో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకం పారాయణ, తదుపరి సత్సంగము నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ కాంచీపురం లో ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయం చాలా విశేషమైనది. శంకరుడు స్థూల రూపంగా కూర్చున్నప్పుడు పార్వతి దేవి వెనకనుంచి వచ్చిందని,పరమేశ్వరుడి కళ్ళు మూసింది లోకమంతా చీకటి కమ్ముకుంది ధర్మానికి ఇబ్బంది కలిగిందన్నారు.ధర్మాన్ని రక్షించి కాపాడే వాడికి ఏమి కలిగిందో అదే లోకానికి కలిగిందని అరుణ కుమారి పేర్కొన్నారు. పరమేశ్వరి పార్వతి దేవిని కోపించి క్షమించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరి స్వరూప, గృహలక్ష్మి, మద్దుల నలిని, ఎందురి సూర్యప్రభ,దర్శి శశికళ, బూర్లె హేమ పద్మ, బూర్లె ధనలక్ష్మి,జ్యోతి, రుక్మిణి,సీత, నాగరాజు, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.





# సొసైటీలో పుష్కలంగా ఎరువుల నిల్వలు



రేపల్లె, మేజర్న్యూస్: మండల పరిధిలోని కైతేపల్లి సొసైటీ లో 55 టన్నులు యూరియా 60 టన్నులు డిఏపి ఎరువుల నిల్వలు ఉన్నాయని రూరల్ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కైతేపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ వడ్డీ లక్ష్మోజి తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ లక్ష్మోజి మాట్లాడుతూ.. రైతులు మోతాదుకు మించి ఎరువులు ఉపయోగించకూ డదన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా వరి సాగు చేస్తారన్నారు. పంటలు వేసే సమయానికి ఎరువులు కైతేపల్లి పిఎసిఎస్ లో పుష్కలంగా ఉన్నాయన్నారు. ప్రజలు ప్రైవేట్ దుకాణాలలో అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేయకుండా సొసైటీలో కొనుగోలు చేయాలన్నారు. సొసైటీ అన్ని విధాల రైతులకు అందుబాటులో ఉంటుందని రైతులు కావలసిన సేవలు అంది స్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ సురేష్ బాబు రైతులు పాల్గొన్నారు.

# సూరేపల్లిలో బాబు-షూరిటీ మోసం గ్యారంటీ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండలంలో ని సూరేపల్లి పంచాయతీ పరిధిలోని వేమవరం గ్రామంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిది వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికుటి అశోక్ బాబు పాల్గొని ప్రతి గడపకు తిరిగి చంద్రబాబు చేసిన మోసాలు గురించి కరపత్రాలను అందజేసి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను వివరించారు.ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలతో ఎలక్షన్లలో గద్దినెక్కిన కూటమి ప్రభుత్వం అన్ని హామీలను నెరవేర్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పటం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు ఇప్పటికైనా ఇచ్చిన హామీలను పారదర్శకంగా అమలు చేసి ప్రజల మన్ననలను పొందాలి తప్ప హామీలు అమలు చేయలేదని ఎవరైనా అంటే నాలుక మందమని ఆయన మాట్లాడిన మాట హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్టిఐ విభాగం ప్రధాన కార్యదర్శి గోవర్ధనగిరి పెద్దబుజ్జి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగం వాసు, పంచాయతీరాజ్ నియోజకవర్గ అధ్యక్షులు బొల్లెద్దు ప్రతాప్,డాక్టర్ యన్నం సురేష్,వాకా అంకబాబు రావు శేఖరం, శొంఠి కామేశ్వరరావు,మోర్ల కోటేశ్వర రావు, శొంఠి వేణు, ఏపూరి నాగేశ్వరరావు, పడమటి సాయి, పురమా శ్రీనివాసరావు,తలతోటి సందీప్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# రోటరీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సాయం

అద్దంకి మేజర్ న్యూస్. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రోటరీ పూర్వ అధ్యక్షులు ఊటుకూరు రామకోటేశ్వరరావు సౌజన్యంతో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న స్థానిక గానుగ పాలేనికి చెందిన పేద విద్యార్థి పఠాన్ అప్రిది ఖాన్ కి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివ ధర పూర్ణ చంద్రరావు, కార్యదర్శి అళహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, ఊటుకూరు రామకోటేశ్వరావు, అద్దంకి లేవి ప్రసాద్, చప్పిడి వీరయ్య,, పువ్వాడ రామకోటేశ్వరరావు, అంజాద్ భాషా తదితరులు పాల్గొన్నారు. తనకు ఆర్థిక సహాయం చేసినందుకు అఫ్రిదిఖాన్ రోటరీ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# దుండగులను కఠినంగా శిక్షించాలి: షేక్ జిలాని



చీరాల, మేజర్న్యూస్: ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో మసీదుకు నిప్పంటించిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు. సోమవారం చీరాల తాసిల్దార్ కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్న ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం కచ్చితంగా ఉందన్నారు. చర్చిలు, దేవాలయాలు, మసీదులు అత్యంత పవిత్రమైనవని అటువంటి వాటికి నేడు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని చెప్పారు. సర్వమత సమ్మేళనంగా భావించే భారతదేశంలో ఇటువంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మసీదుకు నిప్పంటించిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం, అబ్దుల్ ఖాదర్, సామేలు, నాని, మున్నా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం: విన్నకోట



బాపట్ల టౌన్ మేజర్న్యూస్: మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదంతో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు లో భాగంగా బాపట్ల పట్టణ ఏరియా హాస్పిటల్ నందు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్, హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ్, మెడికల్ ఆఫీసర్ ఆర్ ఎం ఓ డాక్టర్ సుజాత లక్ష్మి. చిరంజీవి అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బాపట్ల ఏరియా హాస్పిటల్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించామని ఆగస్టు 22 వరకు ఏదో ఒక ప్రాంతంలో మొక్కలు నాటుతామని తెలిపారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని నమ్మిన మెగాస్టార్ చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని బాపట్ల ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల హృదయాలలో నిలిచిన వ్యక్తి ప్రజల కోసం బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్, స్థాపించి ఎంతో మందికి రక్తదానం నేత్రదానం, రెండు తెలుగు రాష్ట్రాలు కు విపత్తుల సమయంలో చేయూతను మెగా ఫ్యామిలీ అందిస్తుందని అనేక సేవా కార్యక్రమాలకు మారుపేరుగా మెగా ఫ్యామిలీ నిలిచిందని, ఆయన సేవలను కొనియాడారు. మెగాస్టార్ జన్మదినం సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏరియా ఆసుపత్రి సానిటేషన్ సూపర్వైజర్ రాజశేఖర్ రావు, విష్ణు మొలకల చంద్రమోహన్, చిరంజీవి యువత జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన గది నిర్మాణానికి శంకుస్థాపన

మార్టూరు, మేజర్న్యూస్: తాను చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు మధ్యాన్న బోజన సౌకర్యార్థం మరియు చదువుకునేందుకు గది నిర్మాణనికి ఆర్థిక సహాయం చేయడంతో సోమవారం ఆ పాఠశాలలో గది నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల పరిధిలోని కొలలపూడి హైస్కూల్ నందు చదివి అమెరికాలో డాక్టర్ ఉద్యోగం చేస్తున్న కండిమల్ల వేణుబాబు గది నిర్మాణానికి 10 లక్షలు ఆర్థిక సహాయం చేయగా, సోమవారం గ్రామస్తులు ఉపాధ్యాయుల సమక్షంలో శంకుస్థాపన జరిగింది. ఎంఈఓ వస్త్రం నాయక్, గ్రామ సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, బెజవాడ రామకృష్ణయ్య, సాదినేని హనుమంతరావు, కండిమల్ల అంజనేయులు, రామకోటేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, బాలకృష్ణ, ఉపాధ్యాయులు రవి, కరిముల్ల, వీరస్వామి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ విద్యుత్తు వాడకంపై మెరుపు తనిఖీలు



పామూరు, మేజర్న్యూస్: మండలంలో అక్రమ విద్యుత్ వినియోగదారులపై విద్యుత్తు అధికారులు విరుచుకుపడ్డారు. సోమవారం 29 బృందాలుగా విభజైన విద్యుత్ సిబ్బంది మొత్తం 993 సర్వీసులను తనిఖీ చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో పలువురు వినియోగదారులు అక్రమంగా విద్యుత్ వాడుతున్నట్లు బయటపడిందని వారిపై రూ. 2.50 లక్షల జరిమానా విధించామని వారు వెల్లడించారు. ఇకపై కూడా అక్రమ వినియోగం కొనసాగితే క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అధికారులు కఠిన హెచ్చరిక జారీ చేశారు. ఈ తనిఖీల్లో ఇన్వెస్టిగేషన్ విభాగం అధికారి హైమావతి, ఆపరేషన్ విభాగం అధికారి ఉదయకాంతం, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహసింధూ, విద్యుత్ ఏడి కృష్ణారెడ్డి, ఏఈ జిలానితదితరులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ, కృషితో విజయం సాధించాలి: చైర్మన్ అన్నా రాంబాబు




మార్కాపురం, మేజర్న్యూస్: కృష్ణచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం లో ఫస్ట్ ఇయర్ బి.టెక్ విద్యార్థుల ఇనాగురేషన్ఓరియంటేషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలాం సెమినార్ హాల్లో జరిగింది. కార్యక్రమానికి కళాశాల చైర్మన్ అన్నా రాంబాబు, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఫస్ట్ ఇయర్ ఇన్ఛార్జ్ , సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి, అలాగే అన్ని విభాగాల హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్, ఫ్యాకల్టీ సభ్యులు హాజరయ్యారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థుల తల్లిదండ్రులు, కొత్తగా అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అన్నా రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే విధంగా క్రమశిక్షణ, అంకితభావం, కష్టపడి చదవడం ద్వారా విజయాలు సాధించాలని సూచించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల స్థాపన నుండి అభివృద్ధి దిశగా సాధించిన విజయాలను వివరించారు. కళాశాల విజన్, మిషన్, ఉన్నత స్థాయి సదుపాయాలు, ప్లేస్మెంట్ సపోర్ట్, పరిశోధన వాతావరణం గురించి తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థి రాజు చేయూత



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి.తక్కెళ్ళపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థి, టిడిపి నాయకులు కుంచాల రాజు చేయూత నందించారు. సోమవారం స్థానిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాలకు 18 వేల రూపాయలు విలువ చేసే బీరువాను, అదేవిధంగా స్థానిక అంగనవాని కేంద్రానికి 2 వేల రూపాయలు విలువ చేసే ఫ్యాను ను పాఠశాల పూర్వ విద్యార్థి దాత టిడిపి నాయకులు కుంచాల రాజు పాఠశాల హెచ్ఎం టి.సరస్వతికి అందించారు. ఈనెల 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇదే పాఠశాలకు టిడిపి నేత కుంచాల రాజు ఎనిమిది వేల రూపాయలు విలువ చేసి విద్యార్థులకు మెటీరియల్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల పూర్వ విద్యార్థి, టిడిపి నేత కుంచాల రాజు తన ప్రసంగంలో కోరారు. తాను సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ పర్యవేక్షణలో ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు రాజు పేర్కొన్నారు. అనంతరం పాఠశాలకు చేయూతనందించిన పూర్వ విద్యార్థి దాత కుంచాల రాజును హెచ్ఎం. సరస్వతి, ఉపాధ్యాయులు రామ తులసి, రిటైర్డ్ హెచ్ఎం పిపి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ బి.పద్మావతి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపాడు గ్రామ నాయకులు గోరంట్ల చిరంజీవి, కొల్లి రాజేష్, సర్వేపల్లి శీను, కొల్లి లక్ష్మీనారాయణ, ఎస్‌డి జహీద్, దాసరి విజయ్, ప్రేముల అంకయ్య, లాజర్, వందనం, ఈర్ల వెంకయ్య, తగిరం కోటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బార్ పాలసీకి నోటిఫికేషన్ జారీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 2022-2025 బార్ పాలసీ రద్దు చేసి 2025-2028 సం.లకు గానూ నూతన బార్ పాలసీను విడుదల చేయడం జరిగిందని రేపల్లె ప్రొబిషన్ ఎక్సైజ్ సీఐ ఆర్ దివాకర్ తెలిపారు.సోమవారం సి ఐ దివాకర్ మాట్లాడుతూ రేపల్లె మున్సిపాలిటీకి నాలుగు బార్లు మంజూరయ్యాయి అన్నారు. ఆన్లైన్ లో నమోదు కోరకు తేదీ 18 నుండి 26 వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అప్లికేషన్లు స్వీకరించబడతాయన్నారు. నూతన బార్ పాలసీలో లైసెన్సీ ఫీజు ఏ 4 షాపుల లైసెన్సీ ఫీజుతో పోలిస్తే తక్కువ తక్కువగా ఉంటాయన్నారు. లాటరీ పద్ధతి నందు పాల్గొన దలచినవారు 5 లక్షలు దరఖాస్తు ఫీజు రూ. 10,000 ప్రాసెస్సింగ్ ఫీజును ఆన్లైన్, ఆఫ్ లైన్ లేదా హైబ్రిడ్ పద్ధతి ద్వారా చెల్లించుకోవచ్చు అని తెలిపారు. ఒకవ్యక్తికి దరఖాస్తులపై ఎటువంటి పరిమితి లేకుండా ఎన్ని అప్లికేషన్స్ అయిన పెట్టుకోవచ్చు అన్నారు. తదుపరి సమాచారం కోసం స్టేషన్ హౌస్ ఆఫీసర్ నీ సంప్రదించాలన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9440902476 కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు అని సి ఐ తెలిపారు.



## మెగాస్టార్ జన్మదిన వారోత్సవాలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం వ్యాప్తంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలులో భాగంగా మొదటి రోజు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ సిద్ధార్థ, మెడికల్ ఆఫీసర్ సుజాత లక్ష్మి, కర్లపాలెం మండల అధ్యక్షులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి అంజనేష, విష్ణుమొలకల చంద్రమోహన్, పసుపులేటి మహేష్, కామిశెట్టి సాయిబాబు, తిరుమలశెట్టి సాగర్, కోకి రాజశేఖర్ రెడ్డి, ఈమని మణిదీప్, ఆరుమల సుజిత్, అంకిరెడ్డి అనుష్, గరిగంటి శ్రీనివాసరావు, సాయిాన రాంబాబు, దండుప్రోలు కిషోర్, చిరంజీవి యువత జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల సుబ్బయ్య జన్మదిన వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విలువలతో కూడిన రాజకీయాలకు మచ్చలేని ప్రజా సేవకు మారుపేరుగా నిలిచిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అని పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య జన్మదిన వేడుకలు సోమవారం మండలంలోని ఆముదాలపల్లి, నిజాంపట్నం గ్రామాలలో వాడవాడలా నాయకులు, అభిమానులు, మహిళలు జరుపుకుంటున్నారు. నిజాంపట్నం గోకులనగర్ లోని సుబ్బయ్య సతీమణి మాజీ ఎంపీపీ నాగమణి ఆధ్వర్యంలో కేకును కత్తిరించి పంపిణీ చేశారు. అలాగే అముదాలపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు పచ్చ పట్ల గంగరాజు మరియు నిజాంపట్నం పరపతి సహకార సంఘ చైర్మన్ మైలా నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో సుబ్బయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబద్ధత, రాజనీతులకు నిలువుటద్దం సుబ్బయ్యని కొనియాడారు. నిష్కపట త్వం, పరిపాలన జ్ఞానం, మరియు ప్రజా సేవకు పేరుగాంచిన రాజనీతిజ్ఞుడు ఆయన పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు నక్కల పౌల్ రాజు, నర్రా సుందరయ్య, సునీల్, నరేష్, కొనికి వెంకటరావు, రాజేష్, వంశి, కన్నేటి శ్రీను, నర్రా వెంకటేశ్వరరావు, మరకా వేణు, నక్కల శివశంకర్, పిన్ని బోయిన ఈశ్వర్, తేజ, ఎం .కుమార్,, ఎం .రాజు, తోట నాగరాజు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చీకటి జీఓను రద్దు చేయాలి : మాచవరపు రవికుమార్



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: విద్యార్థి సంఘాలను విద్యాసంస్థల్లోకి వెళ్ళనీయకుండా జారీ చేసిన చీకటి జీవోను రద్దు చేయాలని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం కార్యదర్శి మాచవరపు రవికుమార్ అన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి షేక్ పర్వేజ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ కళాశాలలోకి విద్యార్థి సంఘాలు ప్రవేశించొద్దని కూటమి ప్రభుత్వం జారీ చేసిన చీకటి జి ఓ ను తక్షణమే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల్లోనే విద్యారంగాన్ని పూర్తిగా నీరుగార్చిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు బహిర్గతం అవుతున్నాయని భయంతోనే విద్యార్థి సంఘాలను ప్రభుత్వ విద్యా సంస్థల్లోకి రాకుండా చీకటి ఉత్తర్వులు జారీ చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో జూనియర్ కళాశాలలో కనీసం వసతులను కల్పించలేదని ఇలాంటి సమస్యలను విద్యార్థి సంఘాలు దృష్టికి వస్తాయనే లోకేష్ ఉత్తర్వులు ఇచ్చారని విమర్శించారు. విద్యార్థుల సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి సమ స్యల పరిష్కారానికి పోరాటాలు చేసేది విద్యార్థి సంఘాలు అని అన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ఇటువంటి అప్రజాస్వామికమైన ఉత్తర్వులు ఐదేళ్లలో సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఇవ్వలేదని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రజాస్వామ్యత హక్కుల్ని లోకేష్ కాలవస్తున్నారని అన్నారు. విద్యార్థి సంఘాలు రాకూడదంటూ పాఠశాల విద్యాశాఖ ఇంటర్మీడియట్ కోర్టు జారీ చేసిన జీవో ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన ప్రజాపతి



పామూరు, మేజర్‌న్యూస్: వెలిగండ్ల మండలంలోని చోడవరం గ్రామంలో సోమవారం వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దగ్గుపాటి పెద్ద మాల్యాద్రి, వరలక్ష్మి దంపతుల కుమారుడు మధు, మోతుకూరి పవన్‌కుమార్, సుమతి దంపతుల కుమార్తె లక్ష్మి అంకితల వివాహం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో శ్రీ కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షుడు, ప్రజాపతి గురజాల శ్రీనివాసులు పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



## రేషన్ డీలర్స్ అక్రమాలకు పాల్పడితే చర్యలు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేషన్ డీలర్స్ అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ భాష అన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సిహెచ్. పద్మావతి అధ్యక్షతన మండల రేషన్ డీలర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు కార్డుదారులతో మంచి సంబంధాలు కలిగి ఉండాలన్నారు. రేషన్ షాపు సమయపాలన పాటించాలన్నారు . వికలాంగులకు వృద్ధులకు 25వ తేదీ నుండి 30వ తేదీ లోపు ఇంటి వద్దకు వెల్లి రేషన్ అందజేయాలన్నారు. స్టాక్ బోర్డు షాపు ముందు తప్పనిసరిగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి ఓంకార్ మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు నాగుల పున్నారావు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.




## లబ్దిదారుల వివరాలు సేకరించాలి: ఎంపీడీవో

అద్దంకి, మేజర్‌న్యూస్:ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు లబ్దిదారుల పూర్తి వివరాలను సచివాలయ ఉద్యోగులు సేకరించి భద్రపరచుకోవాలని ఎంపీడీవో బి. సింగయ్య అన్నారు. మణికేశ్వరం సచివాలయాన్ని ఆయన సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. పింఛన్లు, దీపం-2, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాల లబ్దిదారుల వివరాలు సిద్ధంగా ఉండాలన్నారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే వారి వివరాలు కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఉప ఎంపీడీవో ప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ రాని వారు సంప్రదించగలరు




రేపల్లె మేజర్ న్యూస్: మండల పరిధిలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు పడని వారు కార్యాలయంలో సంప్రదించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మోహన్ తెలిపారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రైతు సోదరులందరికి ముఖ్య విజ్ఞప్తి అన్నదాత సుఖీభవ పడని వారు 20 ఆగస్టు 2025 లోగా గ్రీవెన్స్ ని సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు తమ పూర్తి డాక్యుమెంట్లతో వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి సమస్యలు పరిష్కారం చేసుకొని అన్నదాత సుఖీభవ పొందాలని తద్వారా ప్రతి రైతుకు చేయూతనదిస్తుందని ఏ ఓ తెలిపారు.



## బతుకమ్మకి సానికొమ్ము ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలోని మాజీ సర్పంచ్ చింతం వెంకట కొండయ్య అత్త గంధ్ర బతుకమ్మ అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. ఆమె మృతదేహాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తమ తహసీల్దార్‌కు ఘన సన్మానం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: తహశీల్దార్‌గా విధులు నిర్వర్తించిన ప్రతి చోట ప్రజలతో పాటుగా, ప్రభుత్వం నుండి ఉత్తమ తహసీల్దార్‌గా ప్రశంసలు పోందుతూ వివిధ హోదాలలో 9సార్లు ప్రభుత్వం నుండి ఉత్తమ తహసిల్దారుగా గుర్తింపు పోందటం ఎంతో గర్వకారణం అని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీస్ ఐక్య వేదిక కమిటీ సభ్యులు అన్నారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ తహశీల్దార్‌గా ప్రశంసపత్రం పోందిన మండల తహశీల్దార్ జె.ప్రభాకరరావును ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీస్ ఐక్య వేదిక కమిటీ వారు కలసి బొకే అందించి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తహశీల్దార్ ప్రభాకర్ రావు ఎక్కడ పనిచేసిన అందరివాడిగా పేరు తెచ్చుకున్నారని ఇలాంటి అధికారులను అభినందించడం మనందరి బాధ్యత అనీ, అధికారులు అందరూ ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీస్ ఐక్య వేదిక ఉపాధ్యక్షులు తెలగతోటి రాధాకృష్ణ మూర్తి, సభ్యులు జ్యోతి డేవిడ్, జైభీమ్ చంటి బాబు, కొమ్మాలపాటి బుజ్జి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నక్క కాంతారావు, మదర్స ప్రిన్సిపాల్ సయ్యద్ హుస్సేన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మహిళలకు ఉచిత బస్సు అందించే స్త్రీ శక్తి పథకంపై మహిళలు హర్షతిరేకం వ్యక్తం చేస్తున్నారని మండల సమాఖ్య అధ్యక్షులైన శారదమ్మ అన్నారు. సోమవారం వెలుగు డిఆర్డి ఆధ్వర్యంలో సమాఖ్య అధ్యక్షులైన శారదమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పోద వీరయ్య హజరైయారు. ఈ సందర్భంగా పోద వీరయ్య మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ఫ్రీ బస్సు కల్పించటంతో మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ఈ పథకం మహిళల ప్రయాణాన్ని సులభతరం చేయడంతో పాటు, వారి ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుందన్నారు. అనంతరం మహిళా సంఘాల అధ్వర్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబుకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుబ్బారావు, శారదమ్మ, పోద వీరయ్య, సర్పంచ్ చిన్న, ఉప సర్పంచ్ చెరుకురి రాఘవయ్య, సీసీలు స్వామి శ్రీలక్ష్మి మాధవి, వివోఏలు గ్రూపు లీడర్లు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్ఐ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బస్టాండ్ సెంటర్లో ఆదివారం రాత్రి 10 గంటలకు గ్రామస్తులతో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్ఐ కే.మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు నివారణ మహిళలపై నేరం ఆస్తి తగాదాలు కుటుంబ సమస్యలు, గొడవలు, సైబర్ మోసాలు, ఆన్లైన్‌లో మోసాలు జరుగుతున్న తీరును వివరించారు గ్రామ శివారుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఉండాలని తెలియజేశారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తుంటే తగిన సమాచారం పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. అన్నదమ్ములు ఆస్తి గొడవలు పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే తగిన చర్యలు తక్కువ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన ఎస్పీ



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఎగువున కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణ నది పరివాహక ప్రాంతాలు వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రదేశాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు.సోమవారం కొల్లూరు,భట్టిప్రోలు మండలాల పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టుల పై నుండి వరద నీరు ప్రవహిస్తున్న ప్రదేశాలలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన రక్షణ పరమైన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనల మేరకు,ఎగువ నుండి ప్రకాశం బ్యారేజ్‌కు వస్తున్న వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకొని బాపట్ల జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంతాలలోని లోతట్టు ప్రదేశాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఇప్పటికే వరద ఉధృతి కారణంగా భట్టిప్రోలు మండల పరిధిలోని పెదపులివర్రు గ్రామంలో ఉన్న చినరేవు,కొల్లూరు మండల పరిధిలోని దోనేపూడి వద్ద ఉన్న చిన్న రేవు కల్వర్టులపై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఇక్కడి పరిస్థితులు గురించి స్థానిక అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు.నీట మునిగిన కల్వర్టుల వద్ద తగిన భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు.బాపట్ల జిల్లా పరిధిలోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో 12 చోట్ల పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశామన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 112/100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. 24/7 బాపట్ల పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు,ఎక్సై ఇన్స్పెక్టర్ నారాయణ, భట్టిప్రోలు,కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐలు ఇతర పోలీస్ అధికారుల సిబ్బంది ఉన్నారు.

## రైతుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రైతులు ఆకాంక్షలు ఆశయాలకు అనుగుణంగా పనిచేసే మారెళ్ళ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని సొసైటీ అధ్యక్షులు బుర్రి అంజయ్య తెలిపారు. మారెళ్ళ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ మారెళ్ళ సొసైటీ చైర్మన్‌గా బుర్రి అంజయ్య పర్సన్ 1 గోరంట్ల సాయిబాబు పర్సన్ 2 తాళ్లూరి వెంకటేశ్వర్లు పిఏసిఎస్ సంఘం నందు సీఈవో ఆధ్వర్యంలో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో సొసైటీ అధ్యక్షులుగా నియమించిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం పరిధిలోని రైతుల అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. సొసైటీ అధ్యక్షులుగా నియమించిన డాక్టర్ లక్ష్మికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ మట్టా సుబ్బారెడ్డి ఎంపీటీసీ పాలపర్తి సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ సుంకర రాఘవరెడ్డి, మారళ్ళ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలం శ్రీనివాసరావు, వాకా బ్రహ్మానంద రెడ్డి, కోనంకి నరేంద్ర, మారెళ్ల జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి చైర్మన్ పూరిమెట్ల యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇరానీ నవాబ్ టీ సెంటర్ ప్రారంభం

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజలకు నాణ్యమైన టి అందించడం ద్వారా వ్యాపారం అధికంగా సాగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్)అన్నారు.సోమవారం పట్టణంలో ఇరానీ నవాబ్ టీ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎస్ మాట్లాడుతూ ఇరానీ నవాబ్ టి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమీర్, కోదండరాం, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా వరద ముంపు పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ స్వయంగా లోతట్టు ప్రదేశాలను సోమవారం పరిశీలిం చారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలోని రహదారులు, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తున్న ప్రదేశాల్లో ప్రజల రక్షణార్థం తీసుకోవలసిన చర్యలపై ఆయన పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, ఎగువ నుండి ప్రకాశం బ్యారేజ్‌కు వరద నీరు అధి కంగా వస్తున్న దృష్ట్యా తక్కువ ఎత్తు ప్రాంతాలను పరిశీలించామన్నారు. ఇప్పటికే భట్టిప్రోలు మండలంలోని పెదపులివర్రు, కొల్లూరు మండ లంలోని దోనేపూడి ప్రాంతాల్లోని కల్వర్టులపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోందని, ఆ ప్రాంతాల్లో తగిన భద్రతా చర్యలు చేపట్టామన్నారు.



## టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్‌కు సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎగువపల్లె గ్రామంలో సీతారామ దేవస్థానం ప్రతిష్ట పూజల్లో సిఎస్‌పురం పట్టణానికి చెందిన టీడీపీ యువనేత, పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడును మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య సమక్షంలో గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్మాణం విగ్రహాలు పరిశీలించి ఆధ్యాత్మికంగా అద్భుతంగా ఉన్నట్లు గ్రామస్థులకు మన్నేపల్లి కార్తీక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## లాటరీ విధానంలో బార్ లైసెన్సులు కేటాయింపు



సూర్య ప్రతినిధి బాపట్ల: రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల కాల పరిమితితో నూతన బార్ పాలసీ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చిందని బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు చెప్పారు. సోమవారం పట్టణంలోని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయం నందు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది సెప్టెంబరు ఒకటి నుంచి 2028 ఆగస్టు 31 వరకు నూతన బార్ పాలసీ అమలులో ఉంటుందన్నారు. లాటరీ విధానంలో లైసెన్స్ దారును ఎంపిక చేస్తారు అని తెలిపారు. ప్రతి బార్ కు కనీసం నాలుగు దరఖాస్తులు వస్తేనే లాటరీ తీయడం జరుగుతుందని తెలియజేశారు. బాపట్ల జిల్లాలో బాపట్ల మున్సిపాలిటీ 04, చీరాల మున్సిపాలిటీ 07, రేపల్లె మున్సిపాలిటీ 04, అద్దంకి నగర పంచాయతీ 01 (17 బార్ లు) గీత కులాలకు సంబంధించి బాపట్ల మున్సిపాలిటీ 01, రేపల్లె మున్సిపాలిటీ 01(2 బార్ లు) మొత్తం 19 బార్ లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ లాటరీ విధానంలో పాల్గొనదల్చినవారు ఐదు లక్షల దరఖాస్తు ఫీజును, రూ 10 వేలు ప్రాసెసింగ్ ఫీజును ఆన్లైన్, ఆఫ్లైన్, హైబ్రిడ్ పద్ధతి ద్వారా చెల్లించాలని తెలిపారు. ఒకవ్యక్తికి దరఖాస్తులపై ఎటువంటి పరిమితి లేకుండా ఎన్ని అప్లికేషన్స్ అయిన పెట్టుకోవచ్చును అని చెప్పారు. ప్రస్తుతం అమలులో ఉన్న పాలసీ ప్రకారం ఉదయం పది నుంచి రాత్రి 11 గంటల వరకే బార్ తెరిచి ఉంచాలి. కొత్త విధానంలో ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు తెరవచ్చు. గీత కార్మిక కులాల కోసం 10% బార్లు రిజర్వ్ చేశారు. వీటికి సాధారణ బారుల లైసెన్స్ రుసుములో 50 శాతమే రుసుముగా నిర్ణయించారని తెలియజేశారు. లాటరీ పద్దతిలో బార్ లు దక్కించుకున్నవారు, లైసేన్సీ ఫీజును మరియు ఏ ఆర్ ఈ టి (అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ టాక్స్) ను ఒకేసారి కాకుండా 06 సమాన వాయిదాల ద్వారా చెల్లించుకొనుటకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించడం జరిగినది అన్నారు. గతంలో షాపులకి సం.కి రూ 79లక్షలు కట్టవలసి ఉంటుంది. అదే విధంగా నూతన బార్ ను తక్కువకు అనగా సంవత్సరానికి 55 లక్షలకు ఇవ్వడం జరుగుతుంది. రెస్టారెంట్ తప్పనిసరిగా కలిగి ఉండవలెనని నిబంధన సడలించి, లాటరీ పద్దతిలో బార్ లు దక్కించుకున్నవారు 15 రోజుల లోపు రెస్టారెంట్ ఏర్పాటు చేసుకోవచ్చని దీని ద్వారా కొత్త వ్యాపారులకు ప్రవేశ వ్యయం తగ్గుతుందని తెలిపినారు. అప్లికేషన్స్ సమర్పించుటకు ఆఖరు తేదీ ఈ నెల 26 సాయంత్రం 05 గంటల వరకు. ఈ సమావేశంలో బాపట్ల ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక, సబ్ ఇన్స్పెక్టర్లు ప్రభుదాస్, మౌనిక పాల్గొన్నారు.